WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
సోమవారం 25 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 238
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఇండియాకు రానున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ త్వరలో భారతదేశాన్ని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. ఆయన పర్యటన తేదీని నిర్ణయించేందుకు ఇరు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నట్లు ఆ దేశ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్‌చుక్ తెలిపారు. గత ఏడాది ఆగస్టులో కైవ్‌ను సందర్శించిన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెలెన్స్కీని భారతదేశానికి ఆహ్వానించారు."భారత్, ఉక్రెయిన్ మధ్య భవిష్యత్తు

మిగతా 2 లో..



## నేడు ఓయూకు రేవంత్ రెడ్డి

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- 2 కొత్త హాస్టళ్లు ప్రారంభించనున్న సీఎం
- పటిష్ట భద్రత నడుమ ముఖ్యమంత్రి పర్యటన
- కంచెలు లేకుండా రావాలని విపక్షాలు డిమాండ్

ఉస్మానియా యూనివర్సిటీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు రానున్న తరుణంలో ఆదివారం నుంచే క్యాంపస్ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. నిరుద్యోగుల నిరసనలు తలెత్తే అవకాశం

మిగతా 2 లో..



# లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా తెలంగాణ

- ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం
- బయోడిజైన్‌కు ఏఐ మంచి ఉదాహరణ
- దేవుడు గొప్ప డిజైనర్, ప్రకృతి ఉత్తమ గురువు
- తెలంగాణ రైజింగ్ 2047 ప్రధాన లక్ష్యం
- మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ టార్గెట్
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- బయోడిజైన్ ఇన్నోవేషన్ 2025 సమ్మిట్
- ఏఐజీ హాస్పిటల్స్ వేదికగా జరిగిన సదస్సు

ఏ ఆవిష్కరణ అయినా దాని ప్రయోజనం, పనితీరు, రూపం అనే మూడు అంశాలపై ఆధారపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "దేవుడు గొప్ప డిజైనర్, ప్రకృతి ఉత్తమ గురువు. మనం మంచి విద్యార్థులమా కాదా అన్నదే అసలు ప్రశ్న" అని సీఎం అన్నారు. హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్స్ వేదికగా జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025 సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణలపై జరుగుతున్న ఈ సదస్సులో మాట్లాడుతూ బయోడిజైన్ ప్రాధాన్యతను వివరించారు. లైఫ్ సైన్సెస్‌లోనూ, వైద్యంలోనూ ప్రకృతి నుంచి నేర్చుకోవడం వల్ల తప్పులు చేయకుండా ముందుకు సాగవచ్చని సూచించారు. కృత్రిమ

మిగతా 2 లో..

## సినీ పరిశ్రమలో వివాదాలు వద్దు

- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం
- కార్మికుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలి
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూచన
- సీఎంతో సినీ నిర్మాతలు, దర్శకులు భేటీ
- త్వరలోనే సినీ కార్మికులతో సీఎం సమావేశం!

తెలుగు సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ

మిగతా 2 లో..

## సురవరం పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా చేస్తాం

- సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం
- మంత్రివర్గంలో మంచి నిర్ణయం తీసుకుంటాం
- సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటు
- తను రాజీపడని, నిరాడంబర జీవితం గడిపారు
- ఎప్పుడూ సిద్ధాంతపరమైన పోరాటం చేశారు
- సురవరంకు నివాళులర్పించిన సీఎం రేవంత్
- సురవరం సుధాకర్‌రెడ్డికు కన్నీటి వీడ్కోలు
- అధికారిక లాంచనాలతో ముగిసిన అంతిమయాత్ర..
- భౌతికకాయం గాంధీ ఆసుపత్రికి అప్పగింత



నగరంలోని మగ్దూం భవన్‌లో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటు అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సురవరం సుధాకర్ రెడ్డి జీవితాంతం రాజీపడని, నిరాడంబర జీవితం గడిపారని, ఎప్పుడూ సిద్ధాంతపరమైన పోరాటం మాత్రమే చేశారని గుర్తుచేశారు. కింద స్థాయి కార్యకర్తగా ప్రారంభించి ఎంపీగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినా ఆయనలో అహంకారం ఎప్పుడూ కనిపించలేదని

మిగతా 2 లో..

## రాజ్యాంగాన్ని కాపాడటమే నా బాధ్యత

- రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చుతున్నారు
- ఉపరాష్ట్రపతి అభ్యర్థి, జస్టిస్ సుదర్శన్ రెడ్డి



దేశంలో ప్రస్తుతం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, రాష్ట్రాల అధికారాలను హరించి వాటిని కేవలం మున్సిపాలిటీల స్థాయికి తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఓ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. "దేశంలో అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నాలు నానాటికీ పెరుగుతున్నాయి. ఇది రాజ్యాంగ

మిగతా 3 లో..



## స్వదేశీ పరిజ్ఞాన మిస్సైల్ ప్రయోగం సక్సెస్

- దేశ డిఫెన్స్ వ్యవస్థలో మరో మైలు రాయి
- ఒడిశా తీరంలో మిస్సైల్ పరీక్షలు
- ప్రశంసించిన పలువురు ప్రముఖులు

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చింది. దేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చే క్రమంలో శనివారం ఒడిశా తీరంలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) తొలి ప్రయోగ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు. ఈ చారిత్రాత్మక విజయంపై డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, భారత సాయుధ దళాలను, పారిశ్రామిక వర్గాలను

మిగతా 3 లో..

## ఓట్ల చోరీని అడ్డుకుంటాం

- ఓట్ల అక్రమాలకు పాల్పడుతోన్న కేంద్రం
- దానికి ఎన్నికల సంఘం పూర్తి సహకారం
- ఓటర్ అధికార్ యాత్రలో రాహుల్ గాంధీ



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పేరిట బిహార్‌లో ఎన్‌డీఏ ప్రభుత్వం పేదల ఓట్ల చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఎనిమిదో రోజు పూర్ణియా జిల్లా ఆరాలో ఆర్జేడీ ముఖ్యనేత తేజస్వీ యాదవ్‌తో కలిసి రాహుల్‌గాంధీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సంఘం సహకారంతో మోదీ ప్రభుత్వం ఓట్ల

మిగతా 2 లో..

## హత్యచేసి.. ముక్కలు ముక్కలుగా కోసి.. మూసీలో పడేసి..

- రోజురోజుకి బలహీన పడుతున్న బంధాలు
- ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యపై అనుమానం
- అతి కిరాతకంగా భార్యను హత్యా చేసిన భర్త
- మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో అమానుష ఘటన



మేడ్చల్ జిల్లా మేడిపల్లి పరిధిలోని బాలాజీ హిల్స్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి గర్భవతిగా ఉన్న భార్యను హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా చేసిన దారుణం వెలుగు చూసింది. గర్భవతిని మరింత జాగ్రత్తగా చూసుకోవాల్సింది పోయి దారుణంగా హత్య చేశాడు భర్త.

మిగతా 3 లో..

## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్(ఫ్రీ కరంట్) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అనుమతి తీసుకున్న వినాయక మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందించనున్నారు. ఈనెల 27వ తేదీ నుంచి గణేశ్ ఉత్సవాలు ప్రారంభం కానున్న విషయం విదితమే. మరోవైపు హైదరాబాద్ నగరంలో గణేశ్ మండపాల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రాముఖ్యత పొందిన ఖైరతాబాద్ గణనాథుడిని విగ్రహ నిర్మాణం చివరి దశకు చేరుకుంది. రాష్ట్రంలో వినాయక చవితి సందడి మొదలైంది. మండపాల

మిగతా 2 లో..



## గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో మరో ముందడుగు..

ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం చేసిన ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ కోసం చేస్తున్న పరీక్షలో మరో ముందడుగు పడింది. మానవ అంతరిక్ష యాత్రలో వ్యోమగాముల భూమికి సురక్షితంగా తిరిగి రావడం కోసం రూపొందించిన పారాచూట్ వ్యవస్థ పనితీరును పరీక్షించేందుకు చేపట్టిన "ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ "ను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని ఇస్రో తన ఎక్స్ ఖాతా ద్వారా తెలియజేసింది. ఈ ప్రయోగం

మిగతా 2 లో..



## ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుంది

- గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారు
- హైడ్రాతో హైదరాబాద్ వృద్ధి అతలాకుతలం
- హైడ్రా అరాచకాలతో కుప్పకూలిన రియల్ ఎస్టేట్
- కాంగ్రెస్ లీడర్ల బ్లాక్ మెయిల్ దందాలకై హైడ్రా
- రేవంత్ రెడ్డికి అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ
- దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి..
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కేటీఆర్ సవాల్

పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్ తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం

మిగతా 3 లో..



# సంపాదకీయం

## ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ధి పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పటి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోదీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజా సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్దు చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోదీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాలకు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గురించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు తీసుకుంటోంది. బీహార్ వ్యవహారం కోర్టులో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా అతికీలక నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నమూనాగా చేసుకోవాల్సి ఉంది. అలాగే దాదాపు 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వెయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కుతు. 140కోట్ల ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అవసరం వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపీటీసీలు,జడ్పీటీసీల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకాని గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్ల బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు, బొజ్జ గణపయ్య విగ్రహాల తరలింపు ప్రక్రియ ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోలీసులు వినాయక మండపాల నిర్వాహకులకు పలు కీలక నిబంధనలు, హెచ్చరికలను జారీ చేశారు. విగ్రహాల తరలింపు, వినాయక మండపాల ఏర్పాటు, నవరాత్రుల నిర్వహణ, నిమజ్జనం తదితర సమయాల్లో కచ్చితంగా పాటించాల్సిన పలు జాగ్రత్తలను, నియమాలను సూచించారు.



# ఓట్ల చోరీని అడ్డుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

అక్రమాలను పాల్పడుతోందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బిహార్‌లోని పూర్ణియా జిల్లాలోని అరారియా వీధుల గుండా మోటారు సైకిల్ నడిపారు. వీరిని చూడటానికి జనం భారీ సంఖ్యలో బారులు తీరారు. ఆగస్టు 17న రాహుల్ గాంధీ ప్రారంభమైన ఓటర్ అధికార్ యాత్ర, 1300 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. ఈ యాత్ర 16 రోజుల పాటు 20 జిల్లాలకు పైగా కొనసాగి, సెప్టెంబర్ 1న పట్నాలో నిర్వహించే భారీ సభతో ముగియనుంది. అయితే ఈ యాత్రలో భాగంగా జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా పేదలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తోందని విమర్శించారు. బిహార్‌లో ఓట్ల చోరీని ప్రతిపక్ష ఇండియా కూటమి అడ్డుకొని తీరుతుందని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ రాజ్యాంగ విరుద్ధమన్న రాహుల్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. దొంగ ఓట్ల విషయాన్ని నేను చెప్పాను, అనురాగ్ ఠాకూర్ కూడా చెప్పారు. నేను చెప్పిన ఐదు నిమిషాల్లోనే అఫిడవిట్ ఇవ్వాలని ఈసీ అడిగింది. కానీ ఇప్పటివరకూ అనురాగ్ ఠాకూర్ నుంచి ఎలాంటి వివరణ కోరలేదు. దీని ద్వారా మీకు ఎన్నికల సంఘం ఎవరి పక్షాన ఉందో స్పష్టంగా అర్థమవుతుంది. ఈసీ నిస్పక్షపాతంగా ఉంటే అనురాగ్ ఠాకూర్ నుంచి అఫిడవిట్ అడిగి ఉండేది. అందుకే అది నిస్పక్షపాతంగా లేదు. బిహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా సంస్థాగతంగా ఓట్ల చోరీ జరుగుతోంది. లక్షలాది ఓటర్ల పేర్లు తొలగించారు. విపక్షం అనేక ఫిర్యాదులు చేసింది. కానీ బీజేపీ ఒక్క ఫిర్యాదు కూడా చేయలేదు. ఎందుకంటే వారి మధ్య భాగస్వామ్యం ఉంది. ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషనర్, బీజేపీ మధ్య ఈ భాగస్వామ్యం ఉంది. ఓటర్లను జోడించడం, తొలగించడంపై ఇప్పటివరకు స్పష్టత లేదు. ఎన్నికల కమిషన్ బీజేపీతో ఉంది కాబట్టి ఎన్నికల కమిషనర్‌ను రక్షించడానికి పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేరు. ముఖ్యమంత్రులపై పీఎంఎల్ఏ చట్టాన్ని ప్రయోగిస్తే, బెయిల్ పొందడం కష్టం, కాబట్టి వారు చట్టాన్ని ఎంతగా తారుమారు చేస్తున్నారో మీరు అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ఈ విషయం ప్రజలకు తెలిసింది. ప్రజలు వారిని వదిలిపెట్టరని అన్నారు.

## గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో మరో ముందడుగు..

మొదటిపేజీ తరువాయి..

గగన్‌యాన్ మిషన్ విజయానికి ఎంతో ముఖ్యమైందిగా ఇస్రో శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వ్యోమగాములు అంతరిక్షం నుంచి భూమి మీదకు తిరిగి వచ్చే క్రమంలో వారి మాడ్యూల్‌ను వేగాన్ని నియంత్రించి.. దాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసేందుకు ఈ పారాచూట్ వ్యవస్థను ఉపయోగిస్తారు. తాజాగా జరిగిన ఈ పరీక్ష సమయంలో, ఒక మాక్ మాడ్యూల్ ఒక విమానం నుండి విడుదలై, కొత్తగా అభివృద్ధి చేయబడిన పారాచూట్ అసెంబ్లీ మార్గదర్శకత్వంలో సురక్షితంగా దిగి, దాని పనితీరును విజయవంతంగా నిరూపించింది.పారాచూట్ విస్తరణ క్రమం ఎండ్-టు-ఎండ్ పనితీరును అంచనా వేయడం, ఇందులో వెలికితీత, డ్రోగ్ చ్యూట్ యాక్టివేషన్, తరువాత ప్రధాన పారాచూట్ విస్తరణ, ల్యాండింగ్‌కు ముందు సజావుగా వేగాన్ని నిర్ధారించడం వంటి వాటిని తెలుసుకోవడం కోసం ఇస్రో ఈపరీక్షను నిర్వహించినట్టు తెలుస్తోంది. గగన్‌యాన్ కార్యక్రమాని మద్దతుగా ఈ ప్రయోగంలో ఇస్రోతో పాటు దేశంలోని పలు ప్రముఖ రక్షణ, పరిశోధనా సంస్థలైన భారత వైమానిక దళం , డీఆర్‌డీఓ, భారత నౌకాదళం, ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ పరీక్షలో పాల్గొన్నాయి. ఈ సంస్థలన్నీ సమన్వయంతో కలిసి ప్రయోగాన్ని విజయవంతం చేశాయి.

## సినీ పరిశ్రమలో వివాదాలు వద్దు

మొదటిపేజీ తరువాయి..

ధ్యేయమని, టాలీవుడ్ అభివృద్ధికి తన వంత సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమ్మె పరిష్కారానికి సహకరించిన రేవంత్ రెడ్డికి టాలీవుడ్ నిర్మాతలు, దర్శకులు ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ లోని నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పలువురు సినీ నిర్మాతలు, దర్శకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సినిమా పరిశ్రమ ప్రాధాన్యత, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను వివరించారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సినిమా పరిశ్రమలో పని వాతావరణం సానుకూలంగా ఉండాలి. త్వరలోనే సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడతాను. ప్రభుత్వం నుంచి పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుంది. కొత్తగా పరిశ్రమలోకి వచ్చే వారికి నైపుణ్యాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం మంచిదని భావిస్తున్నాను" అని చెప్పారు.అంతేకాకుండా, స్కిల్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమ ఇప్పటికే అంతర్జాతీయ స్థాయికి చేరిందని, తెలంగాణలో ఇది అత్యంత ముఖ్యమైన పరిశ్రమగా నిలిచిందని గుర్తు చేశారు. ఇటీవల కార్మికుల సమ్మె విరమణలో ప్రభుత్వం చొరవ చూపిందని, భవిష్యత్తులో నిర్మాతలు%-%కార్మికుల అంశంలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.సినిమా కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, నిర్మాతలు, కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తే పరిశ్రమకు మేలు జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. "సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం ఉంది. పరిశ్రమకు కావలసిన అంశాలను సమగ్రంగా లిఖించుకునే కొత్త పుస్తకాన్ని సిద్ధం చేద్దాం. ఎవ్వరైనా వ్యవస్థలను నియంత్రించడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వం సహించదు.

అందరూ చట్ట పరిధిలోనే పని చేయాలి. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణలు జరుగుతున్నాయని, తెలుగు సినిమాల షూటింగ్ ఎక్కువగా తెలంగాణలోనే జరిగేలా చూడండి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను నిలబెట్టడమే తమ ధ్యేయం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.జూబ్లీ హిల్స్‌లోని నివాసంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని తెలుగు సినిమా ప్రముఖులు కలిశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సినీ నిర్మాతలలో అల్లు అరవింద్, డి. సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డివివి దానయ్య, గోపి, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము తదితరులు పాల్గొన్నారు. దర్శకులలో త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల ఉన్నారు.

## లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా తెలంగాణ



మొదటిపేజీ తరువాయి..

మేధస్సుబయోడిజైన్‌కు మంచి ఉదాహరణ అని, మానవుల మెదడును ఆధారంగా చేసుకొని కృత్రిమ మేధస్సును సృష్టించారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న "తెలంగాణ రైజింగ్ 2047" ప్రస్థానాన్ని ఆయన ప్రస్తావించారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా నిలుస్తుందని, ఈ ప్రయాణంలో మెడ్‌టెక్, వైద్య పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. హైదరాబాద్‌లో ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్, మెడ్‌టెక్ రంగాలు అత్యంత ప్రాధాన్యం కలవని సీఎం గుర్తు చేశారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని అన్నారు.సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. పరిశోధన, పరీక్షలు, తయారీకి అవసరమైన అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 60కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు.

స్థానిక స్టార్టప్‌లు, %మీవీజు%లు గ్లోబల్ కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాయని తెలంగాణ సీఎం వెల్లడించారు. ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు చేస్తున్న డాక్టర్ నాగేశ్వర రెడ్డి, %ూ×+% హాస్పిటల్‌ను రేవంత్ రెడ్డి అభినందించారు. ఇంతకాలం మన మేధస్సు ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగించాం.

ఇకపై మన ప్రజల మేలు కోసం ఉపయోగించాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. డేటా గోప్యతను కాపాడుతూ, ప్రజల వైద్య సహాయం కోసం అవసరమైన డేటాను అందజేస్తామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యాసంస్థలు, రీసెర్చ్ సెంటర్లతో అనుసంధానం చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా పన్నులు, యుద్ధాలు, వాణిజ్య అడ్డంకులు వంటి అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ సమయంలో ఆవిష్కరణలకు తెలంగాణే సరైన వేదిక అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మానవాళిని మరింత ఆరోగ్యంగా మార్చడానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సురవరం పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. "తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సురవరం సుధాకర్ రెడ్డి లేఖ రాశారు. వెంటనే మేం ఆ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాకు సురవరం వన్నె తీసుకొచ్చారని, ఆయన సేవలకు గుర్తుగా అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయియం తీసుకున్నట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు.అలాగే, సీపీఐ నాయకుడి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం తగిన సత్కారం అందిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. "కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు హార్టికల్చర్ యూనివర్సిటీకి, జైపాల్ రెడ్డి పేరు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పెట్టినట్లే, సురవరం సుధాకర్ రెడ్డి పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా త్వరలోనే మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా సంతాపం తెలిపారని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఆదర్శమని, ఆయన స్ఫూర్తిని గుర్తుంచుకుని ముందుకు సాగుతామన్నారు రేవంత్ రెడ్డి. మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లి గ్రామంలో 1942లో జన్మించిన సురవరం సుధాకర్ రెడ్డి (83) శుక్రవారం నాడు కన్నుమూశారు. 1998, 2004లో నల్గొండ లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించి ఎంపీగా కమ్యూనిస్ట్ యోధుడు సురవరం సేవలు అందించారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలపై ఆసక్తి కలగడంతో సీపీఐలో చేరారు. తండ్రి వెంకట్రామిరెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో, స్వాతంత్ర్యోద్యమంలోనూ పాల్గొన్నారు. అదే బాటలో నడిచిన సురవరం వామపక్ష పార్టీలో చేరి కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారు. మానవ వనరుల అభివృద్ధి కమిటీ కింద పనిచేసే ఔషధ ధర నియంత్రణ ఉప కమిటీలో సభ్యుడిగా 1998-99 సంవత్సరాల్లో చేశారు. రైతాంగం, కార్మిక సంఘాల పోరాటాలను ముందుండి నడిపిన ధీశాలి. గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల శ్రేయస్సు కోసం అలుపెరగని పోరాటం చేశారు. ప్రభుత్వాలకు తన విలువైన సూచనలు చేస్తూనే, సమస్యలపై పోరాటాలతో మార్పు తీసుకొచ్చారు.

సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీలు, కామ్రేడ్స్‌తో పాటు జాతీయ రాజకీయాల్లోనూ తీరని లోటుగా నేతలు అభివర్ణిస్తున్నారు. ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర ఆదివారం ప్రభుత్వ అధికార లాంఛనాలతో ముగిసింది. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, వేలాది మంది కార్యకర్తలు



ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు గాంధీ మెడికల్ కాలేజీకి దానం చేసి ఆదర్శంగా నిలిచారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్ నుంచి సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర ప్రారంభమైంది. పోలీసు బ్యాండ్ వాయిద్యాల నడుమ సాగిన ఈ యాత్రలో పార్టీ కార్యకర్తలు ఎర్ర జెండాలతో పాల్గొన్నారు. 'కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. పూలతో అలంకరించిన వాహనంపై ఉంచిన ఆయన పార్థివదేహానికి 'లాల్ సలాం' చెబుతూ నివాళులర్పించారు. సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి వద్దకు యాత్ర చేరుకున్న తర్వాత, పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గన్ సెల్యూట్ సమర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి గౌరవ వందనం సమర్పించారు. కుటుంబ సభ్యులు సురవరం భౌతికకాయాన్ని గాంధీ ఆసుపత్రి వర్గాలకు అప్పగించారు.

## ఇండియాకు రానున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ

మొదటిపేజీ తరువాయి..

వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి ప్రకటనకు సంబంధించి, నన్ను నమ్మండి, మాకు దానికి అవకాశం ఉంది. భారత ప్రధానమంత్రి జెలెన్స్కీని భారతదేశానికి రమ్మని ఆహ్వానించారు. ఇరుపక్షాలు దీనిపై కృషి చేస్తున్నాయి. అధ్యక్షుడు జెలెన్స్కీ కచ్చితంగా భారతదేశంలో ఉంటారని మేం ఆశిస్తున్నాం. ఇది మా ద్వైపాక్షిక సంబంధంలో గొప్ప విజయం అవుతుంది. కచ్చితమైన తేదీపై మేం అంగీకరించడానికి ప్రయత్నిస్తున్నాం" అని ఇండియాలోని ఉక్రెయిన్ రాయబారి వెల్లడించారు. మరోవైపు ఈ ఏడాది చివరి నాటికి రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించనున్నారు. ఈ నెల ప్రారంభంలో రష్యా పర్యటన సందర్భంగా జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివరి నాటికి భారతదేశాన్ని సందర్శిస్తారని ధృవీకరించిన తర్వాత ఈ జెలెన్స్కీ పర్యటన తెరపైకి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాపై 50 శాతం సుంకాలు విధించడం వల్ల భారత్ రష్యా, చైనాలకు దగ్గరవుతున్న తరుణంలో పుతిన్ భారత పర్యటన చాలా కీలకంగా మారనుంది. ఈ సమయంలోనే ఆర్ఐసి త్రయం తిరిగి పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి కోసం వాదిస్తూ "ఇది యుద్ధ యుగం కాదు" అని నొక్కి చెప్పారు. ఆయన పుతిన్, జెలెన్స్కీ ఇద్దరితో కూడా టెలిఫోన్ సంభాషణలు జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని వెల్లడించారు. భారత్ కూడా అలాస్కాలో పుతిన్, ట్రంప్ మధ్య జరిగిన శిఖరాగ్ర సమావేశాన్ని స్వాగతించింది , "శాంతి సాధనలో వారి నాయకత్వం చాలా ప్రశంసనీయం" అని పేర్కొంది. "శిఖరాగ్ర సమావేశంలో సాధించిన పురోగతిని భారతదేశం అభినందిస్తుంది. చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే ముందుకు సాగవచ్చు. ఉక్రెయిన్‌లో వివాదానికి త్వరిత ముగింపును ప్రపంచం చూడాలనుకుంటోంది" అని ఆగస్టు 16న విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## నేడు ఓయూకు రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఉందన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సీఎం రేవంత్ భద్రతా చర్యల్లో భాగంగా ఓయూ క్యాంపస్ మొత్తం ఇనుప కంచెల నడుమ ముట్టడి చేసినట్టుగా కనిపిస్తోంది. అడుగడుగునా కంచెలు బిగించి, పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సీఎం పర్యటనను అడ్డుకునేందుకు విద్యార్థులు, నిరుద్యోగులు ప్రయత్నించే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ ఏర్పాట్లపై ప్రతిపక్షాలు ఘాటుగా స్పందించాయి. "ప్రజా పాలన అంటూ ఇనుప కంచెల మధ్య తిరుగుతున్న రేవంత్ రెడ్డి దేనికి సంకేతం?" అంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓయూలో సీఎం పర్యటన చుట్టూ రాజకీయ వేడి పెరిగింది. భద్రతా చర్యలు ఎక్కడ చూసినా కంచెల మోతగా మారడంతో, రేవంత్ పర్యటనకు ముందే యూనివర్సిటీ రాజకీయ చర్చలకు అడ్డాగా నిలిచింది. ఎలాంటి కంచెలు లేకుండా ఓయూకు రావాలని రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారు. కాగా ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీంలు ఇటీవల ఆహ్వానించారు. సోమవారం నాడు ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11 గంటలకు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మితమైన రెండు కొత్త హాస్టళ్లను సీఎం ప్రారంభించనున్నారు. 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించే వీటి ప్రారంభంతో ఓయూలో వసతి సౌకర్యాలు మరింత విస్తరించనున్నాయి. అదేవిధంగా, గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే మరో రెండు హాస్టళ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరుగనుంది. ప్రస్తుతం ఓయూలో 25 హాస్టళ్లలో సుమారు 7,223 మంది విద్యార్థులు నివసిస్తున్నారు. కొత్త హాస్టళ్లతో విద్యార్థులకు అదనపు వసతులు లభించనున్నాయి. దీనితో పాటు దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ నిర్మాణానికి కూడా సీఎం భూమిపూజ చేయనున్నారు. విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలు అందించడమే ఈ ప్రాజెక్టుల ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు. ఇక 20 ఏళ్ల తర్వాత ఓయూలో ముఖ్యమంత్రి హోదాలో పర్యటించి, ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి కానున్నారు. ఓయూలోని టాగూర్ ఆడిటోరియంలో 1000 మందికి పైగా ప్రొఫెసర్లు, విద్యార్థుల సమక్షంలో "తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు - ప్రభుత్వ ప్రణాళిక" అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు.

# ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుంది

మొదటిపేజీ తరువాయి..

20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి, తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపులలో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్ ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్ ను కేసీఆర్ గారు మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్ కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లేశారని అన్నారు. హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చి వేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు



అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్ లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్ ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు. శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్ లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒకరోజు కేసీఆర్ మీద, ఇంకోరోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని ఆయన ప్రశంసించారు.

# హత్యచేసి.. ముక్కలు ముక్కలుగా కోసి.. మూసీలో పడేసి..

మొదటిపేజీ తరువాయి..



పొరుగింటి వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడ్ని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన స్వాతి (25), మహేందర్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ దంపతులు నగరంలోని బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మహేందర్ తన భార్య స్వాతిని హత్యచేశాడు. అనంతరం ఆమె మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికాడు. కొన్ని శరీర భాగాలను కవర్లలో పెట్టి బయట పడేయాలని భావించాడు. వీరి గది నుంచి పెద్దగా శబ్దాలు రావడం, ఎవరో అరిచినట్లు అనిపించడంతో పొరుగువారు వెళ్లి చూసి షాకయ్యారు. స్వాతిని హత్య చేసిన మహేందర్ అనంతరం భార్య శరీర భాగాలను కవర్లలో ప్యాక్ చేసి పడేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇది గుర్తించిన పొరిగింటివారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడు మహేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. భార్య స్వాతిని హత్య చేసినట్లు నిందితుడు మహేందర్ పోలీసుల ప్రాథమిక విచారణలో అంగీకరించాడు. స్వాతి మృతదేహాన్ని ముక్కలుగా చేసి, తల, కాళ్లు, చేతులను మూసీలో పడేశానని నిందితుడు తెలిపాడు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, ఛాతీ భాగం మాత్రమే లభ్యమైనట్లు సమాచారం. హత్య చేయడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కట్నం సంబంధించి వేధిస్తున్నాడా.. లేక మరో విషయంలో గొడవలు జరుగుతున్నాయా అని విచారణ చేపట్టారు.

# ఐఎస్ఎస్ నుంచి భారత్ చాలా అందంగా కనిపించింది

## భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత్ చాలా అందంగా కనిపించిందని భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా చెప్పారు. ప్రపంచంలోని ప్రత్యేక స్థానంలో, విశిష్ట ఆకారంలో ఉన్నందు వల్లే మన దేశం అలా కనిపించి ఉండొచ్చన్నారు. తాను భారతీయుడిని అయినందున ఈ మాట చెప్పడం లేదని, ఐఎస్ఎస్‌లోని ఏ వ్యోమగామిని అడిగినా ఈ విషయాన్నే చెబుతారని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి రాత్రి టైంలో హిందూ మహాసముద్ర మార్గంలో దక్షిణ దిశ నుంచి ఉత్తర దిశకు ఐఎస్ఎస్ వెళ్లేటప్పుడు, భారత్ చాలా అద్భుతంగా కనిపిస్తుందన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఎంపికైన నలుగురు గగన్ యాత్రీలను సత్కరించేందుకు భారత వాయుసేన (%×ూఖీ%) ఆదివారం న్యూఢిల్లీలోని సుబ్రతో పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా నలుగురు గగన్ యాత్రీలు శుభాంశు శుక్లా (గ్రూప్ కెప్టెన్), పీవీ నాయర్ (గ్రూప్ కెప్టెన్), అజిత్ క్రిష్ణన్ (గ్రూప్ కెప్టెన్), అంగద్ ప్రతాప్ (గ్రూప్ కెప్టెన్)లను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సన్మానించారు. ఈ సందర్భంగా శుభాంశు శుక్లా మాట్లాడుతూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తాను చవిచూసిన అనుభూతి గురించి వివరించారు. అక్కడి నుంచి తాను రికార్డ్ చేసిన భారతదేశం వీడియోను చూపిస్తూ, భూమి ఎగువ వాతావరణంలో ఆక్సిజన్ ఆకుపచ్చ కాంతి, నక్షత్రమయ ఆకాశం ఉన్నాయన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలను శుభాంశు శుక్లా ప్రస్తావిస్తూ, ఈ రెండు నగరాల్లో సూర్యోదయం కావడాన్ని ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములు రోజూ స్పష్టంగా చూడగలుగుతారని చెప్పారు. ఈ గొప్ప సీన్‌ను వ్యోమగాములు ఒక రోజులో ఏకంగా 16 సార్లు చూడగలుగుతారని, అయినా ఏ ఒక్కసారి కూడా బోర్ కొట్టదన్నారు. కొన్ని నెలల క్రితమే అమెరికాకు చెందిన యాక్సియం- 4 మిషన్ ద్వారా శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని(ఐఎస్ఎస్)కు వెళ్లొచ్చారు. అక్కడ ఎదురైన అనుభూతిని తెలిపే క్రమంలో ఆయన ఈవివరాలను వెల్లడించారు. ”భారత వాయుసేనలో చేరిన కొత్తలో నేను సిగ్గరిని. మాట్లాడాలన్నా సంకోచించే వాడిని. నా నిర్ణయాలపై నాకే సందేహాలు వస్తుండేవి. అంతరిక్ష ప్రయాణం చేసే అవకాశం లభిస్తుందని అస్సలు అనుకోలేదు. దాని గురించి ఎన్నడూ కలలు కూడా కనలేదు. రాకేశ్ శర్మ అంతరిక్ష యాత్ర గురించి చిన్నప్పుడు కథలు మాత్రం వినేవాడిని. అటువంటి నన్ను భారత వాయుసేన ఈ స్థాయికి తీసుకొచ్చింది. నాలో ఈ గొప్ప మార్పుకు వాయుసేనే కారణం. విమానంలోని కాక్‌పిట్ నా గొప్ప గురువు. ఈ యూనిఫామ్‌కు నేను రుణపడి ఉంటాను. భారత వాయుసేనకు నా ధన్యవాదాలు. ఇక్కడ కూర్చున్న వాళ్లంతా తమతమ స్థాయిల్లో చక్కగా విధులను



నిర్వర్తించి ఉంటారు. నేనూ అలాగే ఫీలవుతాను. ఏ బాధ్యతను అప్పగించినా చక్కగా నిర్వర్తిస్తాను. ఎయిర్‌ఫోర్స్‌లో చేరే ప్రతీ ఒక్కరికి ఇదే విధమైన బాధ్యతాయుత ప్రవర్తన అలవడుతుంది” అని వ్యోమగామి శుభాంశు శుక్లా చెప్పారు. “నేను యాక్సియం- 4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లాను. మా మిషన్‌కు కమాండర్‌గా పెగ్గీ విట్సన్ ఉన్నారు. అంతరిక్షంలో ఏకంగా 695 రోజుల పాటు గడిపిన రికార్డు ఆమెకు ఉంది. నేను ఒకసారి ఆమెతో సరదాగా మాట్లాడుతూ, దేవుడికి, పైలట్‌కు మధ్యనున్న తేడా ఏమిటో తెలుసా? అని అడిగాను. ఆమె తెలియదు అని చెప్పింది. తాను పైలట్ అని దేవుడు అనుకోడు అని ఆమెకు ఆన్సర్ ఇచ్చాను” అని శుభాంశు శుక్లా వివరించారు. మరోవైపు రానున్న 15 ఏళ్లలో రోదసీ రంగంలో భారత్ భారీ విజయాలు సాధించనుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. 100కు పైగా శాటిలైట్స్‌ను నింగిలోకి ప్రయోగించనుందని పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన నేషనల్ స్పేస్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారత స్పేస్ సెక్టార్‌కు సంబంధించిన 15 ఏళ్ల రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. 2040 వరకూ, ఆపైన భారత రోదసి కార్యక్రమాలకు ఇది మార్గనిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రానున్న 15 ఏళ్లలో ప్రయోగించే ఉపగ్రహాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంకేతిక మిషన్లు, ప్రైవేటు రంగానికి సంబంధించిన ఉపగ్రహాలు ఉంటాయన్నారు. అంతరిక్ష పరిజ్ఞానాన్ని ఆహార, నీటి భద్రతకు, విపత్తులను ఎదుర్కోవడానికి, పర్యావరణ పరిరక్షణ, సమ్మిళిత అభివృద్ధికి ఉపయోగిస్తామని చెప్పారు.

# రాజ్యాంగాన్ని కాపాడటమే నా బాధ్యత

మొదటిపేజీ తరువాయి..

మౌలిక స్వరూపానికి గొడ్డలిపెట్టు లాంటిది. జీఎస్టీ విధానంలో మార్పులు తీసుకురావడం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా విధానాలు రూపొందించడం వంటి చర్యలు సమాఖ్య వ్యవస్థను తీవ్రంగా బలహీనపరుస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ఇలాగే కొనసాగితే, రాష్ట్రాలు తమ ప్రాముఖ్యతను కోల్పోయి కేవలం మున్సిపాలిటీలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది” అని హెచ్చరించారు. దేశమంటే రాష్ట్రాల సమాహారం అనే విషయాన్ని అందరూ గుర్తించాలని జస్టిస్ రెడ్డి నొక్కి చెప్పారు. “భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వంలోనే ఉంది. మన రాజ్యాంగం కూడా రాష్ట్రాల ఐక్యతకే పెద్దపీట వేసింది. ఈ ప్రాథమిక సూత్రాన్ని కాపాడుకున్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుంది” అని ఆయన అభిప్రాయపడ్డారు. సమాఖ్య హక్కుల కోసం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ గట్టిగా పోరాడుతున్నారని ప్రశంసించారు. తన న్యాయవాద వృత్తిని గుర్తుచేసుకుంటూ, “గత 52 ఏళ్లుగా న్యాయమూర్తిగా నేను రాజ్యాంగాన్ని నిలబెట్టాను. ప్రజలు నాకు అవకాశం ఇస్తే, భవిష్యత్తులో కూడా రాజ్యాంగాన్ని కాపాడటానికి, దాని విలువలను పరిరక్షించడానికి కట్టుబడి ఉంటాను. నాపై నమ్మకం ఉంచిన ప్రజలను గానీ, రాజ్యాంగాన్ని గానీ నేను ఎప్పటికీ నిరాశపరచను” అని హామీ ఇచ్చారు. అ౦తకుముందు, పాలనలో తమిళనాడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. “ఆరోగ్యం, విద్య, సామాజిక-ఆర్థిక అభివృద్ధి వంటి రంగాల్లో తమిళనాడు అద్భుతమైన దార్శనికతతో ముందుకు సాగుతోంది. మానవాభివృద్ధిలో ఈ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉంది,” అని పేర్కొన్నారు. తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి స్టాలిన్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర నేతలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై వారు ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, రాజ్యాంగ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు.

# స్వదేశీ పరిజ్ఞాన మిస్సైల్ ప్రయోగం సక్సెస్

మొదటిపేజీ తరువాయి..

రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. “ఐఏడీడబ్ల్యూఎస్ విజయవంతమైన అభివృద్ధికి కృషి చేసిన డీఆర్‌డీవో, సాయుధ దళాలు, పరిశ్రమలకు నా అభినందనలు. ఈ ప్రత్యేకమైన



ప్రయోగ పరీక్ష మన దేశ బహుళస్థాయి గగనతల రక్షణ సామర్థ్యాన్ని రుజువు చేసింది. శత్రువుల వైమానిక దాడుల నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు, ముఖ్యమైన సంస్థలకు ఇది మరింత పటిష్ఠమైన రక్షణ కల్పిస్తుంది” అని ఆయన పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) అనేది ఒకే వ్యవస్థ కాదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బహుళస్థాయి రక్షణ వ్యవస్థ. ఇందులో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (క్యూఆర్‌శామ్), అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (వీషోరాడ్స్) క్షిపణులతో పాటు అధిక శక్తివంతమైన లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ (డీఈడబ్ల్యూ) కూడా ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ కలిసి భారత గగనతలానికి ఒక అభేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఓయూకు రావడన్ని స్వాగతిస్తున్నాము: బీసీ ఎస్ఎఫ్

సికింద్రాబాద్, ఆగస్టు 24 (సాక్ష్యం)



పదేళ్ల పాలనలో ఓయూ అభివృద్ధి కి నోచుకోలేదు, ప్రజాపాలన ప్రభుత్వం లో ఓయూ లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాకను బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ స్వాగతం తెలుపుతుంది అని రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కి బీసీ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గౌరవంగా వినతి తెలియజేస్తున్నాము. మీ నాయకత్వం లో యూనివర్సిటీ అభివృద్ధి దశ లో ముందడుగు వేయాలి అని కోరుతున్నాము. ఓయూ అభివృద్ధి కి 1000కోట్ల బడ్జెట్ ను కేటాయించాలి. ఓయూ లో ఆదునాతున హాస్టల్ భవనాలను నిర్మించాలి. ఓయూ లో పీహెచ్డీ ఎస్సీ ఎస్టీ బీసి విద్యార్థులకు ఫెలోషిప్స్ అంద జేయాలి, ల్యాబ్, గ్రంధాలయం సౌకర్యాలను మెరుగు పరిచాలి. గత ప్రభుత్వం పెంచిన ఫీజులను తగ్గించాలి. యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న, సరిపడ 1000 అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి. పీహెచ్డీ, ఓయూ పీజీ కౌన్సిలింగ్ లో 42% రిజర్వేషన్ ను అమలు చేయాలి. ఓయూ లో పెండింగ్ లో ఉన్న మెస్, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 7500 కోట్ల ఫీజు రియంబర్స్, స్కాలర్షిప్ లను విడుదల చేసి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల ఆర్థిక%శ్రీ%గా చేయూత నివ్వాలి. యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించాలి. ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీ లను రద్దు చేయాలని పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్య మంత్రి స్టాలిన్ మాదిరిగా రాష్ట్రము లో %చీజ్టూ% (జాతీయ విద్యా విధానం )2020ని అమలును నిలిపి వేయాలి. ఓయూ స్వయం ప్రతిపతి కి భంగం కలగకుండా, క్యాంపస్ ప్రజాస్వామ్యం ను రక్షించాలి. విద్యారంగంలో సమూల మార్పులు చేస్తూ, యుద్ధంప్రతి పాదానంగా నిరుద్యోగ సమస్య కు పరిష్కారం చూపాలి. ఓయూ లో పరిశోదన కు కావలిసిన అవకాశాలు కల్పించాలి. అని వారు తెలిపారు.

# తెలంగాణ అర్చకుల సమస్యలపై రాష్ట్ర కార్యవర్గ సమావేశం

హైదరాబాద్(సాక్ష్యం): హైదరాబాద్‌లో తెలంగాణ అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి ముఖ్య బాధ్యులు హాజరయ్యారు. జేఏసీ చైర్మన్ గంగ ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, “ప్రతి అర్చకుడు పెంచడం తమ ఉద్యమ ఫలితమని గంగు ఉపేంద్ర శర్మ చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోల్లో అర్చకుల సమస్యలను చేర్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 65-ఎ ద్వారా వేతనాలు సాధించడంలో తమ పోరాటం కీలకం అని వివరించారు. అర్చకులకు ఇన్సూరెన్స్ పథకం భక్తుల మద్దతు పొందడానికి అర్చకులు సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. అయితే, “ప్రస్తుతం కొందరు కేవలం పేరు కోసం నాయకులమని చెప్పుకుంటూ విమర్శలు చేయడం తగదు. చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి” అని గంగు ఉపేంద్ర శర్మ వ్యాఖ్యానించారు.




స్వతంత్రంగా ఎదగగలగాలి. అర్చక సంఘాల్లో బీసీ వర్గాల వారికి పెద్దపీట వేశాం అన్నారు. తెలంగాణ అర్చక సమస్యల పరిష్కారానికి అనేక న్యాయ పోరాటాలు చేసి ఫలితాలు సాధించామన్నారు. ఆదాయం ఉన్న చోట దేవాదాయ శాఖ ఉంటుందని చామత్కరించారు” ఉమ్మడి రాష్ట్రంలోఅర్చక సమస్యలపై జరిగిన పోరాటాల ఫలితంగానే దూప దీప నైవేద్యం పథకం అమలులోకి వచ్చిందని తెలిపారు. మొదట 3600 ఆలయాలకు ఈ పథకం తీసుకురాగా, వేతనాలను రూ.2,500 నుండి రూ.6,000కు, ఆ తర్వాత రూ.10,000కు తీసుకురావాలని, ఈ మేరకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు.

బ్రాహ్మణుల ఆత్మగౌరవం కోసం చేసిన పలు పోరాటాలను గుర్తుచేశారు. అర్చక వెల్ఫేర్ ఫండ్ ద్వారా చిన్న అర్చకులకు ప్రయోజనం చేకూర్చామని అన్నారు. అదే సమయంలో, 34వ సెక్షన్ ప్రకారం ఆలయాలకు ఆదాయం పెంచే దిశగా అర్చకులు కూడా కృషి చేయాలని, సహేతుకమైన డిమాండ్లతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దూప దీప నైవేద్యం పథకంలో కొందరు డబ్బులు వసూలు చేయడం సరికాదని అన్నారు. సమావేశంలో..... అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ చార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ శర్మ, డిడిఎన్ఎస్ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పెరంబుదూరి శ్రీకాంత్ స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్నా మోహన్ శర్మ, ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శటగోపం శ్రీనివాస్ చార్యులు ఏ డబ్ల్యు ఎఫ్ సభ్యుడు జక్కాపురం నారాయణ పూర్వ అధ్యక్షులు శ్రీనివాస్ సుదర్శన్ ముఖ్య సలహాదారు శ్రీకోటి జలందర్ ఉన్నారు. ఈ సమావేశం ద్వారా అర్చకుల హక్కులు, సంక్షేమం, ఆలయాల అభివృద్ధిపై పలు కీలక తీర్మానాలు ఆమోదం పొందాయి.


**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, మొదటి అంతస్తు, డి.నం.5-37-155, 4/15, బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 16-11-20/6/6/1/1, మొదటి అంతస్తు, టివి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, మూసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్- తెలంగాణ-500036.
బ్రాంచ్ ఆఫీస్: సరయు ప్లాజా, షాప్ నం.2-10-874/2/సి, మొదటి అంతస్తు, వడ్డేపల్లి గ్రామం, సుబేదారి, బ్యాంక్ కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001
బ్రాంచ్ ఆఫీస్: షాప్ నం:4, ఎ బ్లాక్, గుప్తా స్క్వేర్, 60 ఫీట్ రోడ్ కర్నూల్ రోడ్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523002
బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 47-3-22, గ్రౌండ్ ఫ్లోర్, 5వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం ఎ.పి.-530016.
బ్రాంచ్ ఆఫీస్: 2వ అంతస్తు యొక్క పార్ట్ ఏ, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరబాద్-500072

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.

దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **“ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా”, “ఉన్నది ఉన్నట్లుగా”** మరియు **“ఏదయితే ఉందో అది”** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | షేక్ నాగుల్ మీరా (రుణగ్రహీత) షేక్ నాగుల్ బీ (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001408621 | డి నం. 7-55 డి నం. 333/1 లేమల్లె గ్రామ పంచాయతీ, అమ్మవారి గుడి దగ్గర, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522016 | రూ. 5,90,888/- ఆగస్టు 19, 2025 | రూ. 9,54,000/- | రూ. 95,400/- | సెప్టెంబర్ 19, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 26, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 25, 2025 సా॥ 05:00 లోపు | భౌతిక స్వాధీనం |
| 2. | మహ్మద్ యూనస్ షరీఫ్ (రుణగ్రహీత) రేష్మా సుల్తానా (సహ-రుణగ్రహీత) Lan No. LHDSK00001491797 | తెలంగాణ రాష్ట్రంలోని కట్టల్‌మండి నాంపల్లి స్టేషన్ రోడ్ హైదరాబాద్‌లో ఉన్న ఇంటి ప్రాపర్టీ మునిసిపల్ నెం. 5-4- 780/5 (పిటిన్ నెం. 1080510572) యొక్క యావత్తు | రూ. 34,51,604/- ఆగస్టు 19, 2025 | రూ. 33,97,140/- | రూ. 3,39,714/- | సెప్టెంబర్ 02, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 09, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | రూపేష్ శర్మ (రుణగ్రహీత) శర్మ సంతోషి దత్త రాంజీ (సహ-రుణగ్రహీత) Lan No. NHADI00001262535 | ఇంటి నెం. 1-2-68/డి/1 వార్డ్ నెం. 1 బ్లాక్ నెం. 2 శాంతి నగర్ ఆదిలాబాద్ పిన్-504306 | రూ. 19,44,167/- ఆగస్టు 19, 2025 | రూ. 18,85,719/- | రూ. 1,88,572/- | సెప్టెంబర్ 02, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 09, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | చేబ్రోలు ఆనంద్ సురేష్‌బాబు (రుణగ్రహీత) చేబ్రోలు అనిత (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001444739 & LHGTR00001445603 | డోర్ నెం. 1-289, అసెస్‌మెంట్ నెం. 542, సర్వే నెం. 165/Aలో, వేమవరం జిపి,, బల్లికురువ మండలం, మార్టూరు ఉప జిల్లా, ఒంగోలు, ప్రకాశం ఆంధ్రప్రదేశ్-523113 | రూ. 17,19,088/- ఆగస్టు 19, 2025 | రూ. 14,71,770/- | రూ. 1,47,177/- | సెప్టెంబర్ 02, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 09, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 సా॥ 05:00 లోపు | భౌతిక స్వాధీనం |
| 5. | గెడ్డ అనిల్ కుమార్ (రుణగ్రహీత) గెడ్డ కృపావతి (సహ-రుణగ్రహీత) Lan No. LHVPM00001488685 & LHVPM00001488713 | ఫ్లాట్ నం. 917, ఎంవివి మరియు ఎంకె పార్క్, సర్వే నం. 59/1బి, 60/1, 58/3, 52/5సి, 60/6, కుర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026 | రూ. 24,07,064/- ఆగస్టు 19, 2025 | రూ. 26,58,150/- | రూ. 2,65,815/- | సెప్టెంబర్ 19, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 26, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 25, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | వెంకట సుబ్బరాజు రుద్రరాజు (రుణగ్రహీత) రుద్రరాజు కృష్ణంరాజు (సహ-రుణగ్రహీత) (Co-Borrower) Lan No. LHKKY00001401992 | ఆర్‌సిసి రూఫ్డ్ సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నెం. 301, మూడవ అంతస్తు, ఇంటి నెం. 5-301, కాసా ఎన్‌క్లేవ్‌లోని ప్లాట్ నెం. 88 పార్ట్ (నార్త్ పార్ట్) సౌత్ పార్ట్ 89/ఎ మరియు 89/బిలో సర్వే నెం. 165 మరియు 166 శ్రీ కృష్ణ నగర్, కిష్టారెడ్డిపేట గ్రామం హైదరాబాద్, అమీన్‌పూర్ మండలం, తెలంగాణ-502000 | రూ. 34,07,567/- ఆగస్టు 19, 2025 | రూ. 29,16,000/- | రూ. 2,91,600/- | సెప్టెంబర్ 02, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 09, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 7. | దూదేకుల రామిజ (రుణగ్రహీత) దూదేకుల షషావలి (సహ-రుణగ్రహీత)దూదేకుల షరీఫా బీ (సహ-రుణగ్రహీత) Lan No. LHKNO00001508577 & LHKNO00001508980 | జోహరాపురం గ్రామం కర్నూలు మండలం మరియు జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు ఆంధ్రప్రదేశ్- 518001 సర్వే నెం. 7B2A2B వార్డ్ నెం. 69లోని డి నెం. 69/619-ఎలో ఉన్న నివాస గృహం యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్ | రూ. 21,06,229/- ఆగస్టు 19, 2025 | రూ. 19,49,670/- | రూ. 1,94,967/- | సెప్టెంబర్ 02, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 09, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 08, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 8. | కాటమరెడ్డి వెంకట లక్ష్మి (రుణగ్రహీత) శ్రీనివాసరావు బలిజ (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001376886 | ఫ్లాట్ నం.102, డి నం 25-27-37 డి, 388/బి, గరుడాద్రి మైఫేర్ అపార్ట్‌మెంట్, అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001 | రూ. 31,02,614/- ఆగస్టు 19, 2025 | రూ. 25,20,000/- | రూ. 2,52,000/- | సెప్టెంబర్ 19, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 26, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 25, 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు 25 సెప్టెంబర్, 2025, 8 సెప్టెంబర్, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో 25 సెప్టెంబర్, 2025, 8 సెప్టెంబర్, 2025,సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో 25 సెప్టెంబర్, 2025, 8 సెప్టెంబర్, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన “ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం”కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.

తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి. అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : ఆగస్టు 25, 2025
ప్రదేశం : గుంటూరు, హైదరాబాద్, ఆదిలాబాద్, ప్రకాశం, విశాఖపట్నం, కర్నూల్

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106

# రంగన్న గుడి చైర్మన్ రంగయ్య మృతి





**కోదాడ ఆగస్టు 24( సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని రంగన్న గుడి దేవాలయ చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. దేవాలయ అభివృద్ధిలో ఆయన కీలకపాత్ర పోషించారు. రంగయ్య పార్థివ దేహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయన స్వగృహంలో నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య నాయకులు పందిరి సత్యనారాయణ గుడుగుంట్ల శ్రీనివాసరావు గుడుగుంట్ల సాయి, గుడుగుంట్ల శంకర్,గోళ్ళ చంద్రయ్య, కొత్తూరు నాగేశ్వరరావు, ఉమేష్, పురుషోత్తం, భాస్కర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం








**కోదాడ ఆగస్టు 24( సాక్ష్యం)** ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ప్రజాపిత బ్రహ్మాకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం వారి మాజీ నిర్వాహకురాలు దాది ప్రకాష్ మణి 18వ స్మృతి దినోత్సవం సందర్భంగా విశ్వబంధుత్వ దినోత్సవం లో భాగంగా ఆదివారం స్థానిక బ్రహ్మాకుమారి వారి ఆధ్వర్యంలో తిరుమల బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ డాక్టర్ ప్రమీల, రాజయోగిని బ్రహ్మకుమారి లక్ష్మి, బ్రహ్మకుమారి త్రివేణి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ బ్రహ్మకుమారి శివారు దయా హృదయంతో సమాజం మానవాళి యొక్క ఆరోగ్యం శాంతి సుఖవంతమైన జీవితం జీవించటానికి ఎంతో కృషి చేస్తున్నారని అభినందనలు తెలిపారు. రాజయోగి బ్రహ్మకుమారి త్రివేణి మాట్లాడుతూ... రక్తం యొక్క విలువను రక్తం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ రక్త దాతలకు భగవంతుని ఆశీర్వాదాలు లభిస్తాయని వారు తెలిపారు. ఎంతోమంది జీవితాలను నిలబెట్టే అదృష్టం కలుగుతుంది అని విశేషంగా సంస్థ యొక్క సభ్యులు ప్రతి ఒక్కరు తమ తమ సహయోగం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. 30 మంది రక్తదానం చేసినట్లుగా పేర్కొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ ఒడి బియ్యం అన్నప్రసాద వితరణ





**చౌటుప్పల్ ఆగస్టు 24 (సాక్ష్యం)** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని14 వార్డులో గల శ్రీ ఊర ముత్యాలమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారి ఒడిబియ్యం వండి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వారం అమ్మవారి బోనాలు దేవస్థాన అధ్యక్షులు సంద గళ్ళ సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తొర్పునూరు రవి గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని బోనాలు సమర్పించారు. ఈరోజు అమ్మవారి ఒడిబియ్యం వండి భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించినందుకు దేవస్థాన కమిటీని ఈ సందర్భంగా అభినందించారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ పుర ప్రముఖులు చింతల తిరుమలరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, అన్నమోని గోవిందరాజు, ఉష్కాగుల శ్రీనివాస్, సుర్వి నర్సింహ గౌడ్, చింతకింది అంజయ్య గౌడ్, బొంగు జంగయ్య గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, తాడూరి పరమేష్, తోర్పునూరి సాయిలు, జక్కర్తి శేఖర్, ఉష్కాగుల నాగరాజు, తొర్పునూరి మల్లేష్ గౌడ్,ఊడుగు రమేష్ గౌడ్, పబ్బు శ్రీకాంత్, సంద గళ్ళ నాగరాజుగౌడ్, బొంగు శ్రీనివాస్, రాజపేట అశోక్, తోర్పునూరి యాదయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మురుగు కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**చిట్యాల ఆగస్ట్ 24(సాక్ష్యం)** వెలిమినేడు లో డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులు పూర్తి చేసి,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను,నెలికంటి నర్సింహ లు డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్వే చేసి,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వెలిమినేడు గ్రామంలో నూతనంగా డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరారు.అవసరమైన చోట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు.మురికి నీరు వల్ల వరి పంట పొలాలు దెబ్బ తింటున్నందున మెయిన్ రోడ్ కి కాలువలు నిర్మించి,ఇగోర్ఘు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పంది నరేష్, గ్రామ శాఖ కార్యదర్శిలు నాతి వెంకట్రామయ్య,సుర్కంటి మోహన్ రెడ్డి,అరూరి శంభయ్య, దుర్గయ్య, స్వామి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగ విన్యాసాలలో సౌమ్య విద్యా మందిర్ విద్యార్థులు




**చిట్యాల ఆగస్టు 24(సాక్ష్యం)** నల్లగొండ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నల్గొండ జిల్లా యోగాసన్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ – 2025కు చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రుద్రారపు మల్లేష్ తెలిపారు. అండర్ 8-10 బాలుర విభాగంలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులు పొలిమేర అజయ్ కుమార్, రొండి సాయిజశ్వంత్ లకు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి, ప్రధానకార్యదర్శి నంద్యాల రాజశేఖర్ రెడ్డి, సహాయకార్యదర్శి నిరసనమెట్ల నాగార్జున చేతులమీదుగా మెరిట్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పలువురు గ్రామస్తులు అభినందించారు.

## మట్టి వినాయకుని నిలబెడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

– బత్తుల విప్లవ్ గౌడ్



**చౌటుప్పల్ ఆగస్టు 24 (సాక్ష్యం)** మట్టి వినాయకుని నిలబెడదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని చౌటుప్పల్ మాజీ గ్రామపంచాయతీ వార్డు మెంబర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ అన్నారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ.. భారతదేశానికి యువత పట్టుకొమ్మలాంటివారు రాబోయే టటువంటి వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని వాడి పకృతి దేవతను పరిరక్షిద్దామని సూచించారు. హిందూ సంప్రదాయంలో ప్రకృతికి విశేషమైన ప్రాముఖ్యత ఉందని తెలియజేశారు.పర్యావరణ హిత గణేశ్ విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మండపాల్లో, ఇండ్లల్లోనూ పర్యావరణ హిత వినాయక ప్రతిమలను ప్రతిష్టించి పూజించాలని కోరారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించుకుంటే పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మట్టి గణపతులను నిమజ్జనంతో నీటి కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించేలా ఉత్సవ కమిటీలు చైతన్యం చేయాలని కోరారు.

## చింతపల్లి రోడ్ చౌరస్తా వద్ద ప్రమాదకరంగా రోడ్ సైడ్ వ్యాపారంపై స్పందించిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ ఆగష్టు 24(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడా పరిధిలోని చింతపల్లి కి వెళ్లే హైవే చౌరస్తా దగ్గర ప్రభుత్వ భూమి లో పర్మనెంట్ సెటప్ వేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ దృష్టికి వెళ్లగా వెంటనే అట్టి వ్యాపారాలపై చర్యలు తీసుకున్నారు ట్రాన్స్ఫారం పక్కనే పర్మినెంట్ సెటప్లు చేసుకుని ప్రమాదకరమైన ప్రదేశంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న పలుసార్లు హైవే మీద వచ్చే వాహనాలు ఆ ప్రదేశంలో దూసుకుపోయి ప్రమాదం జరిగిన సంఘటన లు ఎన్నో ఉన్నాయి అయినా ఏదేచ్ఛగా ప్రభుత్వ భూమిలో మట్టి పోఇంచుకొని లెవెల్ చేసుకొని కర్రలు బాదుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు ఆదివారం వస్తేచాలు హైవే రోడ్ పక్కన బండ్లు నిలుపుతున్నారు హైవే పై అతివేగంగా వచ్చే వాహనాలకు ఇబ్బందికరంగా మారాయి ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ తన దృష్టికి వచ్చిన రెండు గంటల్లోనే ఇట్టి వ్యాపారాలను తొలగించారు ఇట్టి ప్రమాదకరమైన ప్రదేశాలలో వ్యాపారాలు నిర్వహించకుండా చర్యలు తీసుకున్న మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వాహనాదరులు స్థానికులు ధన్యవాదములు తెలిపారు.

## పిఎంజి యువసేన ఆధ్వర్యంలో పబ్బ ఆరాధ్య గుప్త జన్మదిన వేడుక






**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండలఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా కుమార్తె పబ్బ ఆరాధ్య గుప్తా జన్మదినం సందర్భంగా పి ఎం జి యువసేన ఆధ్వర్యంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో మరియు ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం పబ్బమహేష్ గుప్తా యువసేన కార్యాలయంలో పీఎంజి యువసేన సభ్యుల అందరి సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పీఎంజి యువసేన సభ్యులు మాట్లాడుతూ శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దయతో ఉమామహేశ్వరి దేవుని ఆశీర్వాదంతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య ముదిరాజ్, గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్యారసాని కమలాదేవి దశదిన కర్మలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**నేరేడ్మెట్ ఆగస్టు 24 (సాక్ష్యం న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు ప్యారసాని గౌరీ శంకర్ సతీమణి, మాజీ వార్డు మెంబర్ ప్యారసాని శ్యామ్ కుమార్, మాతృమూర్తి, కీర్తిశేషులు ప్యారసాని కమలాదేవి దశదిన కర్మ నేరేడ్మెట్‌లోని జీ కె. సరస్వతీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, కీర్తిశేషులు కమలాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్యారసాని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ప్యారసాని గౌరీ శంకర్ కుటుంబ సభ్యులు, మాజీ ఏంబిసి చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ నాయకులు క్రిశాంక్, బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీ.కె. హనుమంతు రావు, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, హేమంత్ పటేల్, మధుసూదన్ రెడ్డి, సాయి గౌడ్ , కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని పల్లె దావకాన: ఎనమల్ల నవీన్

**సాక్షమ్ న్యూస్. డిండి.** తవక్లాపూర్ గ్రామంలో ఉన్నటువంటి పల్లె దావకానని ప్రారంభించాల ఇట్టి కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ముఖ్యతిధిగా పాల్గొని వారు మాట్లాడుతూ డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సబ్ సెంటర్ గా ఉన్నటువంటి తవక్లాపూర్ గ్రామంలోని పల్లె దావకాన సంవత్సరం కావస్తున్న ఓపెనింగ్ కి నోచుకోవడం లేదు. సీజనల్ వ్యాధులతో గ్రామస్తులు పట్టణాలకు వెళ్లలేక వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు తక్షణమే పల్లె దావకానాన్ని అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. లేనియెడల మండల వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని వారన్నారు.ఈ కార్యక్రంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్, ఏఐవైఎఫ్ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు నల్లబోతుల మహేష్,గోద మహేష్,కోశాధికారి ఎండి షమీద్,సహాయ కార్యదర్శి ఎండి ఆదిల్,నూనె మల్లేష్,యాతం సైదులు,గంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విష కీటకం కరువడంతో మహిళ మృతి



**చిట్యాల ఆగస్ట్ 24(సాక్ష్యం)** షేక్ షాహిన్(39) అనే మహిళ ఆదివారం నాడు అనుమానాస్పద విష కీటకం కరువడంతో మరణించిన సంఘటన చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం మృతురాలు కూలి పని చేసుకుంటూ జీవిస్తుంది తన ఇంట్లో నిద్రిస్తుండగా శనివారం నాడు తెల్లవారుజామున ఆమె ఎడమ కాలి పైన ఏదో గుర్తుతెలియని విష పురుగు కరువడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మూడు గంటలకు చనిపోయినది తెలిపారు.ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు.తన భర్త సలీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.


## కామ్రేడ్ చిలుమూల కిషన్ రెడ్డి సేవలు మర్చిపోలేనివి






**సాక్ష్యం న్యూస్,శివంపేట.** చిలుముల సువాసిని రెడ్డి భర్త చిలుముల శేష సాయి రెడ్డి తండ్రి కీర్తిశేషులు చిలుముల కిషన్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. అనంతరం భవన కార్మికులకు బోర్ వేయించారు. గౌతాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చిరస్థాయిగా ఉండే విధంగా వాటర్ ప్లాంట్ ను డొనేట్ చేశారు.కీర్తిశేషులు కిషన్ రెడ్డి జ్ఞాపకార్థం చిరస్థాయిగా ఉండే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి , వైయస్సార్సీపి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ , శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి జంగం వెంకటేష్ , బండారి నగేష్. పెద్ద నరసన్న. బండారి సాయి కిరణ్. కుమ్మరి నాగరాజు. పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.

## చిత్తరయ్య కాలనీలో నిర్మించిన టూల్ రూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ సర్కిల్ ఆగస్ట్ 24 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 135 డివిజన్ లోని చిత్తలయ్య కాలనీలో 12 లక్షలతో నూతనంగా నిర్మించిన టూల్ రూమును కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూజ కార్యక్రమాలు నిర్వహించి, టూల్ రూమును ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీవాసులు కృష్ణారావు, బాల మల్లు, బిక్షపతి గౌడ్, నారపరెడ్డి, సత్యనారాయణ మూర్తి, డాక్టర్ పట్టాభి, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

## నాటి రోజులను మళ్లీ తెస్తామని

# చెప్పి మరి కాంగ్రెస్ పార్టీ దాని నిజం చేసింది

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని మబ్బుల నుంచి యూరియా కోసం ఇటుకలు, క్యూ లైన్ లో పెట్టి అనేక ఇబ్బందులు పడుతున్న విషయం ను స్థానిక రైతుల ద్వారా తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్దకు చేరుకున్నారు. రైతులతో మాట్లాడుతూ నాటి రోజులను మళ్లీ తెస్తామని చెప్పి మరి కాంగ్రెస్ పార్టీ దాన్ని నిజం చేసిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. అనంతరం రైతులతో కలిసి అక్కడే నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై శివంపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల సహకారంతో ప్రధాన రహదారిపై ధర్నా ను చేపట్టారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక రైతుకు ఒక యూరియా సంచి ఇస్తే పంట దిగుబడి ఏ విధంగా వస్తుందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రైతులకు సరియైన సమయానికి ఎరువులు యూరియాను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేక కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం వారికి పరిపాటిగా మారిపోయిందన్నారు. అంతకుముందు అధికారులతో మాట్లాడి మరో రెండు లారీలలోడ్ల యూరియా ను అందుబాటులోకి తీసుకురావాలని లేని పక్షంలో యూరియా వచ్చేవరకు రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వారెవ్వా ఎంత గొప్ప మార్పు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్ అంటున్న రైతన్నలు

### రైతులము పొలం చూసుకోవాలా రోడ్డెక్కాలా






**సాక్ష్యం న్యూస్,శివంపేట.** వరి పంటలకు యూరియా వేస్తేనే పంటలు దిగుబడులకు భరోసాలు.. ప్రాణం పెట్టి పంటలను పండించడానికి అష్ట కష్టాలు పడుతున్న భూమిపుత్రులు ఇప్పుడు రోడ్లపై, యూరియా దుకాణాల ముందు బారులు తీరి యూరియా కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు. ఇల్లు వదిలి పొలం వదిలి యూరియా కోసం చలిని వానను ఆకలిని లెక్కచేయకుండా గంటల తరబడి ఒక యూరియా బస్తా అయినా లభిస్తుందననే గంపెడు ఆశతో రైతులు రోడ్డున పడ్డారు. శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఫర్టిలైజర్ షాప్ ముందు ఆదివారం సుమారు కిలోమీటర్ మేర చెప్పులను వరసలో పెట్టి యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతుల దుస్థితి యూరియా కొరతను రైతుల వ్యా దను ప్రతిబింబిస్తుంది. పంటలు మొలకెత్తుతున్న దశలో యూరియా వేయడం అనివర్యం. ఈ క్రమంలో నెల నుంచి రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో యూరియా అవసరం మరింత పెరిగింది. దీంతో గత వారం నుంచి రైతులు క్యూలో నిలబడుతున్నారు. శివంపేట ప్రాథమిక సహకార సంఘం కార్యాలయమునకు యూరియా లారీ వస్తుందని సమాచారం రైతులకు అందింది. వెంటనే మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆదివారం తెల్లవారుజామున 5 గంటల నుంచి కార్యాలయంముందు బారులు తీరారు. గంటలు గడిచినప్పటికీ యూరియా రాకపోవడంతో చెప్పులను వరుసగా ఏర్పాటు చేసి పక్కకు నిలుచున్నారు. క్రమక్రమంగా చెప్పుల వరుస కిలోమీటర్ వరకు సాగింది. చివరకి బస్తాల యూరియా లారీ వచ్చింది. వ్యవసాయ అధికారులు యూరియా పంపిణీ పక్కాగా జరగడానికి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు రక్షణగా పోలీసులు నిలబడ్డారు. వ్యవసాయ అధికారులు మరియు ప్రాథమిక వ్యవసాయక సహకార సంఘం సిబ్బంది.ఒక్కొక్క రైతుకు ఒక్క బస్తా తీసుకోవడానికి టోకెన్లు అందించారు. ఒక లారీబస్తాల యూరియా మాకు అందుతుందో లేదో అని నిరాశగా ఎదురు చూశారు. అక్కడ ఉన్న రైతులు కొంతమంది మాట్లాడుతూ 15 రోజుల నుంచి యూరియా కోసం మండలంలోని ప్రాథమిక సహకార సంఘానికి రావడం జరిగింది కానీ నాకు ఒక బస్తా కూడా యూరియా దొరకలేదు అని అన్నారు. యూరియా వస్తుందని తెలిసి మబ్బుల్ని వచ్చి కూసుంటే టోకెన్ దొరికింది కానీ యూరియా బస్తా దొరకలేదు. గింత గోస నేను ఎప్పుడు చూడలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల గిప్పుడు యూరియా ఇవ్వకపోతే పంటలు ఆగమయితాయి దిగుబడి తక్కువగా వస్తుందని రైతులు నిరాశగా అన్నారు. ప్రభుత్వం ఎట్లైనా చేసి రైతులకు యూరియా అందేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేడు జరిగే ఎస్ఎల్ఎన్ ప్రాపర్టీ

# ఆరోవవార్షికోత్సవ వేడుకను విజయవంతం చేయండి





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా శ్రీ ఎస్ ఎల్ ఎన్ పండుగ రానే వచ్చేసింది. ఈనెల 25న సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్న వేడుకలకు కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్ ముస్తాబ్ అవుతున్నది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా ఫోక్ సింగర్ మంగ్లీ హాజరై తన ఆట పాటలతో అల్లరించనున్నారు. ఇంటర్నేషనల్ మోటివేషన్ స్పీకర్ శ్రీపాదరం తన మోటివేషన్తో సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి బిజినెస్ లో మెలకువలు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూరు మల్లారెడ్డి, కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ నాయకులు కొలను హనుమంత రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు తదితరులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ సిఎండి కిరణ్మయి మాట్లాడుతూ వార్షికోత్సవానికి ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఎండి రాకేష్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ అంటేనే మనందరి ఫ్యామిలీ. ఈ పండుగ మన అందరి పండుగగా జరుపుకోవాలని అన్నారు.

# వడ్డీ వ్యాపారుల గుండెల్లో గుబులు

### – ఆర్మూర్లో కొరడా ఝులిపిస్తున్న పోలీసులు – అజ్ఞాతంలో కొందరు వడ్డీ వ్యాపారులు




**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 24:** బాధితుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీల కు డబ్బులు ఇస్తూ జలగల్లా పట్టి పీడిస్తున్న వడ్డీ వ్యాపారుల గుండెల్లో ఒక్కసారిగా గుబులు మొదలైంది. శనివారం ఆర్మూర్ పట్టణంలోని పోలీసులు బృందాలుగా ఏర్పడి వడ్డీ వ్యాపారులపై మెరుపు దాడులు చేయడంతో కోట్లు విలువచేసే ఆస్తి దస్తావేజులు, సంతకాలు చేయించుకున్న కాళీ చెక్కుల ను చూసి పోలీసులు బిత్తర పోయారు. దీన్ని బట్టి చూస్తే ఆర్మూర్ పట్టణంలో ఎంత భారీగా వడ్డీ వ్యాపారం జరుగుతుందో అంచనాల కు అందడం లేదు. శనివారం జరిపిన పోలీసుల దాడుల్లో7 కోట్ల విలువైన ప్రాంసరీ నోట్లు, చెక్కులు,13.97 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఇంచార్జ్ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆర్మూర్ పట్టణం, మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలో అక్రమ రుణ వ్యాపారంపై పోలీసులు ముసుగుతీశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా, లైసెన్స్ లేకుండా ప్రజల వద్ద నుండి వస్తువులనుతాకట్టుపెట్టించుకుని, ఖాళీ ప్రాంసరీ నోట్లపై, ఖాళీ చెక్కులపై బలవంతంగా సంతకాలు తీసుకొని, వారిని భయపెట్టి అధిక వడ్డీ వసూలు చేస్తున్న 7 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. బాధితుల అవసరాన్ని ఆసరాగా చేసుకున్న వడ్డీ వ్యాపారులు తలకు మించిన వడ్డీలు వసూలు చేస్తున్నట్లు సమాచారం.ఈ దాడిలో పోలీసులు రూ.13,97,600 నగదును స్వాధీనంచేసుకున్నారు. అదేవిధంగా దాదాపు 7 కోట్ల రూపాయల విలువైన ప్రాంసరీ నోట్లు, చెక్కులు, బాండ్లు కూడా బయటపడ్డాయి. అక్రమంగా ప్రజలను దోచుకుంటున్న ఈ మనీలెండర్లపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే వెలుగులోకి వచ్చినవి కొన్ని మాత్రమేనని ఇంకా వెలుగులోకి రాకుండా ఎంతోమంది చీకటిగా వడ్డీ వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు మనిషిపై నమ్మకంతో అవసరానికి వడ్డీకి ఇచ్చే వ్యాపారులు నేడు మనిషి ముఖాన్ని చూడకుండా కేవలం వారు ఇచ్చే ఆస్తి పత్రాల పైన లేక బంగారం పైనే వడ్డీలకు రుణం ఇవ్వడంతో ఎలాంటి ఆస్తి లేని వారి పరిస్థితి బ్రతుకు అయోమయంగా తయారైందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాజంలో రాబడి తగ్గి అవసరాలు పెరగడంతో వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది. ఇదిలా ఉంటే కొందరు వడ్డీ వ్యాపారులు ద్విచక్రవాహనాలను, కార్లను కూడా తనకా పెట్టుకుని వడ్డీ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ అక్రమ రుణ రాకెట్ బయటపడటంతో ఆర్మూర్ ప్రాంత ప్రజల్లో ఊరట వ్యక్తమవుతోంది.

# నాచారం డివిజన్ అపార్ట్ మెంట్స్ జేఏసీ ఏర్పాటు



**సికింద్రాబాద్, ఆగస్టు 24 (సాక్ష్యం)...** నాచారం డివిజన్ లోని అపార్టుమెంట్స్ అసోసియేషన్స్ జేఏసీ ఏర్పాటు అయ్యింది. ఈ మేరకు ఆదివారం నాచారంలోని బీసీఏ కార్యాలయంలో నాచారంలోని అపార్ట్ మెంట్స్ అసోసి యేషన్స్ అధ్యక్షులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అపార్ట్ మెంట్లల్లో ఉండే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు జేఏసీ ఏర్పడినట్లు తెలియ జేశారు. అన్ని అపార్ట్ మెంట్లల్లో త్రాగునీరు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్ మెంట్స్ ఉన్న డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేనందున్నారు. డ్రైనేజీ పొంగి పొందుతున్న జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. భవిష్యత్తులో స్థానిక సమస్యలను కార్పొరేటర్, ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలి పారు. ఈ సమావేశంలో 15 అపార్టుమెంట్ల అధ్యక్షులు హాజరవ్వగా కోఆర్డినేటర్ కళ్యాణ్ కుటీర్ ఏ బ్లాక్ అధ్యక్షులు తల్లా వెంకటేష్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా అపార్ట్ మెంట్స్ జేఏసి వ్యవస్థాపకులు, సలహాదారులు నల్ల రాధాకృష్ణ హాజరయ్యారు. ప్రతినిధులు జి. సత్యనారాయణ, సామునూరి రామకృష్ణ రాజు, డి.బాస్కర్ గుప్తా, బి. రణధీర్ రెడి, డి. రాఘు రామకృష్ణ, కామేశ్వర రావు, టి. అనురాధ, కరుణాకర్, భవాని అశోక్, పరమేష్, వేణు, రాధా కృష్ణ, పి.భాష తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులను అలరిస్తున్న పాకాల అలుగు



**ఖానాపురం ఆగష్టు 24(సాక్ష్యం న్యూస్ ) :** రైతుల పాలిట కల్పతరువు ప్రకృతి అందాలకు నిలయమైన పాఖాల సరస్సు పరవళ్ళు తొక్కుతూ మత్తడి పడుతూ కనువిందు చేస్తుంది . పది రోజులుగా పాకాల మత్తడి పోస్తుండడంతో పాఖాల అందాలు రెట్టింపు స్థాయిలో కనువిందు చేస్తున్నాయి. పాకాల అందాలను వీక్షించడానికి రైతులు పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వస్తున్నారు. కాకతీయుల కాలంలో నిర్మి తమైన పాఖాల సరస్సు ధాన్యాగారాన్ని అందించడమే గాక ప్రకృతి అందాలకు నిలయమై పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. పాతిక వేలు ఎకరాలకు సాగు నీరు అందిస్తూ వ్యవసాయ కూలీల పాలిట ఇల వేల్పుగా, 35వేల మంది రైతు కుటుంబాల పాలిట కల్పతరువుగా వెలుగొందుతోంది. కాకతీయుల కాలంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతను ఇచ్చి నీటి వసతుల ఏర్పాటుకు గోలుసుకట్టు చెరువులను నిర్మించారు. మండలంలోని అశోక్ నగర్ శివారులో 1213లో గణపతి చక్రవర్తి పాఖాల సరస్సు నిర్మించారు. కేవలం వర్షాధార మైన పాఖాల సరస్సు ఆనాడు కేవలం 5 వేల ఆయకట్టుకు మాత్రమే సాగునీరందించేది. కాలక్రమేణా పెరుగుతున్నఅ జనాభా కు అనుగుణంగా పోడు భూముల సాగు విస్తీర్ణం పెరిగి నేటికి పాతికవేల ఆయకట్టుకు చేరుకుంది . పాఖాల సరస్సుకు రెండు ప్రధాన తూములు అందులో గండు తూము, సంగెం తూముల గుండా నీరు బయటకు ప్రవహించి తుంగ బంధం,జాలుబంధం,పస్నూరు, మాటు వీరారం ,సంగెం 1 ,2,3 ,ప్రధాన కాలువల ద్వారా పాతిక వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట భూములకు సాగు నీరందిస్తుంది. ఫాఖాల సరస్సు నీరు ఖానాపురం, చెన్నారావుపేట,గూడూరు, మహబూబాద్ పరిసర ప్రాంతాలకు సాగునీరందిస్తు సస్యశ్యామలం చేస్తుంది.

**పాఖాల పూర్తి సామర్థ్యం :** పాఖాల పూర్తిసామర్థ్యం 30.2 పీట్లు అనగా 3262.72 ఎంసిఎఫ్ టిల నీటి నిల్వ కలిగి ఉంటుంది. సరస్సు నిండి మత్తడి పోస్తే సరస్సు క్యాచ్ మెంట్ ఏరియా 2 72 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 22 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో నీరు విస్తరించి ఉంటుందని నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. సరస్సు మత్తడి ద్వారా వెళుతున్న నీరు మున్నేరు వాగుగా మారి మహబూబాద్, ఖమ్మం ,నల్గొండ ,కృష్ణ , జిల్లాలో ప్రవహించి కృష్ణానదిలో పాకాల నీరు కలవడం విశేషం.

# స్వర్ణ నంది అవార్డు అందుకున్న రామ రాజేష్




**సికింద్రాబాద్, ఆగస్టు 24 (సాక్ష్యం)** జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఎస్ఎఫ్ఏ రామ రాజేష్ కు స్వర్ణ నంది 2025 అవార్డు లభించింది. ఈ మేరకు కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలో తెలంగాణ సరస్వతి పరిషత్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును మాజీ ఇరిగేషన్ చైర్మన్ వేణుగోపాల చారి, దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా రామరాజేష్ అందుకున్నారు. కరోన సమయంలో సేవలు, చెత్త పాయింట్ల వద్ద చెత్త వేయకుండా చేసిన కృషి గుర్తించి కీర్తి ఆర్ట్స్ ఫౌండేషన్ వారు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ కె. రామ రాజేశ్వరరావు, కీర్తి ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు బిందు, కాపర్ సర్కిల్ బి ఆర్ టి యు అధ్యక్షులు జి .కురుమన్న తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పోటీకి సిద్ధం

### – ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట ఆగష్టు24(సాక్ష్యం న్యూస్ ) :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేయాలని, అలాగే ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యలపై పోరాటాల నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగానికి కనువిప్పు కలిగించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) దుగ్గొండి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి కామ్రేడ్ సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన గిర్నిబావిలోని జి ఆర్ బి ఫంక్షన్ హాల్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని దాంతో స్థానిక సంస్థలు నిర్వీర్యంగా మారిపోయాయన్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కార్యకర్తలు ఆందోళన పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సమయత్త%శీ% కావాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎన్నికల హామీలన్నింటినీ అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై గ్రామాల్లో కార్యకర్తలు సర్వే నిర్వహించి స్థానిక అధికారులకు విన్నవించాలని పరిష్కార%శీ% కాకపోతే పోరాటాలకి శ్రీకారం చుట్టాలని ఈ క్రమంలో అన్ని గ్రామాల్లో తక్షణమే పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పేరుకపోయిన సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 1న ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశం ప్రారంభంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు నాగెల్లి కొమురయ్య మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు మండల నాయకులు గటికే జమున బుడిమే సురేందర్ బత్తిని కుమారస్వామి గీసపాక కొమురయ్య గాంధీ కుమారస్వామి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**ఖానాపురం ,ఆగష్టు24(సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం బండమీది మామిడి తండా గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి బాలరాజు తల్లి బోడ తారమ్మ అనారోగ్యంతో మరణించింది. కాగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తారమ్మ మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన దున్నపోతుల సంజీవ మంజుల దంపతుల కుమారుడు వాసు రోడ్డు ప్రమాదంలో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ సర్పంచ్ లు సోమయ్య బూస రమా అశోక్, కోరే సుధాకర్ వల్లెపు శ్రీను ఎస్.కె నాగుల్ మీరా, రాము మోతిలాల్ నాయక్ బోదాసు ఐలయ్య వీరన్న సామ్య నాయక్ బోదాసు వెంకన్న వెంకన్న శివరాత్రి రమేష్ రాజు నాయక్ మిట్టపల్లి యాకూబ్ బోడ రాజేందర్ ఓర్సు రవి దున్నపోతుల ఎల్ల స్వామిఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, అనుబంధ సంఘల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### మట్టి గణపతి ప్రతిమలను
## అందజేసిన డాక్టర్ లక్కరాజు నిర్మల



**సికింద్రాబాద్, ఆగస్టు 24 (సాక్ష్యం)** అవా కేర్ ఫౌండేషన్ తార్నాక స్ట్రీట్ నెంబర్ వన్ లో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా డాక్టర్ లక్కరాజు నిర్మల ఆధ్వర్యంలో 200 గణేష్ ప్రతిమలను ప్రజల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవాకేర్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ లక్కరాజు నిర్మల నరసింహారావు, విద్య, రమ, లత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు ఓయూలో కట్టుదిట్టమైన భద్రత

– నేడు ఓయుకు సీఎం హెూదాలో మొట్టమొదటిసారి హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి



**సికింద్రాబాద్, ఆగస్టు 24 (సాక్ష్యం)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓయూకు సోమవారం రానున్న నేపథ్యంలో యూనివ ర్సిటీ క్యాంపస్ లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. వర్సిటీలో కొత్తగా నిర్మించిన ఇంజినీరింగ్, పీజీ విద్యార్థుల హాస్టల్స్ ప్రారంభం, మరో రెండు కొత్త హాస్టల్స్ నిర్మాణానికి శంకుస్థాపన, ఠాగూర్ ఆడి టోరియంలో అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం తదితర కార్యక్రమాలలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. సీఎం కార్యక్రమాల్లో ఎవరైన అవాంఛ రైనా అల్లర్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా క్యాంపస్ లో అదనపు బలగాలను మోహరించను న్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఆందోళనలు, నిరసన కార్యక్రమా లు చేపడితే అరెస్ట్ చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమాలు సజావుగా జరిగేలా విద్యార్థులు, ఉద్యోగులు సహకరించాలని పోలీసులు కోరారు.

# పాపన్న గౌడ్ స్ఫూర్తితో
# స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు సత్తా చాటాలి



**నర్సంపేట ఆగష్టు24(సాక్ష్యం న్యూస్ ) :** దక్షిణ భారత తొలి బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో బహుజనులు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పాపన్న విగ్రహం కమిటీ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ అధ్యర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సారయ్య గౌడ్,రమేష్ గౌడ్ మాట్లాడు తూ క్షత్రియ వంశస్తులే రాజులు కావాల్సిన తరుణంలో ఒక సామాన్యుడు, గీత కార్మిక కుటుంబానికి చెందిన సర్వాయి పాపన్న గౌడ్ 33 కోటలను జయించిన వీరుడన్నారు. ఎలాంటి అవకాశాలు లేని పాపన్న గౌడ్ గోల్కొండ కోటకు రాజయినప్పుడు ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలున్న నేటి తరుణంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో గౌడ కులస్తులు ఇతర బీసీ కులాలతో ఏకమై అధిక స్థానాలు సాధించాలన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక్క గౌడ కులస్తులకే చెందిన వాడు కాదని, బావుజను లందరికి చెందిన వాడన్నారు. ఛత్రపతి శివాజీకి సమాకాలీకుడయిన పాపన్న గౌడ్ చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యంశాల్లో చేర్చాలని, అసెంబ్లీ, పార్లమెంట్ హాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటం పెట్టాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్ గౌడ్, గౌడ్, నాగేల్లి వెంకటనారాయణ గౌడ్,కోల వెంకటేశ్వర్లు గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్,గోపగాని వెంకట్ గౌడ్,శీలం వీరన్న గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మంచిక రాజు గౌడ్, పంజాల వెంకట్ గౌడ్,కొండి రాము గౌడ్, గంధసిరి సామ్రాజ్యం గౌడ్, గౌడ్,సొల్తీ సాయికుమార్ గౌడ్,కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్,గంప రాజేశ్వర్ గౌడ్, దుపటి కుమార్ గౌడ్,కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, వేముల రవి గౌడ్, గండి రవి గౌడ్, గండి నర్సయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్,ముంజ అశోక్ గౌడ్, గండి సంతోష్ గౌడ్,సొల్తీ అనిల్ గౌడ్,తాళ్లపెల్లి చంద్రిమౌళి గౌడ్,ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, కక్కేర్ల అశోక్ గౌడ్, గండి రాము గౌడ్, సొల్తీ రవి గౌడ్, బాల్నే రాజు గౌడ్, జూలూరి శివ గౌడ్, బైరి నాగరాజు, దొంతి సంతోష్ గౌడ్, తాళ్లపెల్లి చేరాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి
## నివాళులర్పించిన జనగామ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే



**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్: ఆగస్టు 24** హైదరాబాద్ లోని మక్దూం భవన్లో ఆదివారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ ప్రధాన కార్యదర్శి, లోకసభ మాజీ సభ్యులు శ్రీ సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళు లర్పించినారు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సీపీఐ శ్రేణులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## కమ్యూనిటీ పోలీసింగ్‌తో ప్రజల్లోకి లాలాగూడ పోలీసులు



**సికింద్రాబాద్, ఆగస్టు 24 (సాక్ష్యం)** కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం లాలాగూడ ఎస్సై అమర్ సింగ్ పోలీస్ బృందంతో కలిసి లాలాగూడ రైల్వే మైదానంలో ప్రజలకు కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సిసి కెమెరాల ఉపయోగ%శీ% మాదకద్రవ్యాలు, 100 డయల్స్, సైబర్ క్రైమ్ 1930, గణేష్ విగ్రహాల భద్రత గురించి పోలీస్ అధికారి నాగేశ్వరరావు బిసి 1 తో పాటు కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అమర సింగ్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ అనేది నేరాలను నివారించడానికి, తగ్గించడానికి, ప్రజా భద్రతను మెరుగుపరచడానికి సమాజంతో కలిసి పనిచేసేందుకు కృషి చేస్తుందన్నారు. సమాజ%శీ%లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి పౌరులతో బలమైన బంధాలను ఏర్పరచు కునేందుకు ప్రజల్లోకి వెళు తున్నామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం పోలీసులకు మరియు పౌరులకు మధ్య అంతరాన్ని తగ్గించడమే అన్నారు. పోలీసులను సమాజంలో ఒక భాగంగా ఏకీకృతం చేయడం మరియు అందరూ కలిసి సురక్షితమైన సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయడమే అన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డికి
## ఓయూకు స్వాగతం తెలుపుతున్నాం: తాళ్ళ అజయ్



**సికింద్రాబాద్, ఆగస్టు 24 (సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ గుండె చప్పుడైన ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ పర్యటనను సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్(%ూజూూ%) వ్యవస్థాపక అధ్యక్షుడు తాళ్ళ అజయ్ స్వాగతిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ నుండి బయటపడిన తెలంగాణ ప్రజలు ఉద్యమ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందని సబ్బండ కులాల ఆశయాల సాధనలో భాగంగా తెలంగాణ ప్రజలు ఏదైతే సామాజిక సమతుల్యతను కోరుకుంటున్నారో కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ నాయకత్వంలో అమలు చేస్తున్న పాలసీలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సామాజిక సమస్యలైన ఎస్సీ వర్గీకరణ, కుల గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించి రాజ్యాంగ ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందించే దిశగా మొదటి అడుగు పడిందన్నారు. ఈ సందర్భంగా భావిస్తు ఉ స్మానియా విద్యార్థులుగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు..అదేవిధంగా గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థ, ఉ స్మానియా యూనివర్సిటీ ని స్వయంగా పర్యటించే సంసిద్ధతను వ్యక్తం చేయడం గొప్ప మార్పుకు సంకేతమని భావిస్తున్నామని చెప్పారు..మీ పర్యటన ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు, తెలంగాణ సమాజం కోరుకుంటున్నట్లుగా ఉ స్మానియా యూనివర్సిటీకి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించడమే కాకుండా పరిశోధన రంగంలో విద్యావంతుల ఆలోచన,మానసిక పరివర్తనకు దారి తీస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో ఓయూ క్యాంపస్ లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజా పాలన ద్వారా దానిని కొనసాగించే విధంగా ప్రభుత్వ పాలసీలు ఉండాలని, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో ప్రకారం నిరుద్యోగ,విద్యా వ్యవస్థ లో ఉన్న విద్యార్థి,అధ్యాపక,ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

### అస్వస్థతకు గురైన పిల్లలను
## పరామర్శించిన ఆర్జెడి ఝాన్సీ



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపెట్ మండలంలోని రత్నాపూర్ అంగన్వాడి కేంద్రంలో శనివారం రోజు తాగునీటి బిందెలో ఎలుక పడటం వల్ల ఆ నీటిని తాగి 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు . ఆ విషయం తెలుసుకున్న వరంగల్ ఆర్జెడి ఝాన్సి ,మెదక్ జిల్లా సంక్షేమ అధికారి హైమవతి, నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి చిన్నారులకు పరామర్శించడం జరిగింది.ఆసుపత్రిలోని పిల్లల ఆరోగ్య పరిస్థితి ఏరియా ఆసుపత్రి సుపరిండెంట్ అడిగి తెలుసుకోవడం జరిగింది. పిల్లలకు ఎలాంటి సమస్య లేదని కానీ మరో 24 గంటలు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచి తర్వాత వారిని డిశ్చార్జి చేస్తామని వైద్యాధి కారి చెప్పడం జరిగింది. ఆర్జెడి ఝాన్సీ డిడబ్ల్యూ హైమావతి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తెలియజేయాలని అందరూ అందుబాటులో ఉంటామని తెలియజేశారు

## శాంతినగర్‌లో ఏరులై పారుతున్న మురుగు నీరు

– పట్టించుకోని జలమండలి అధికారులు






**సికింద్రాబాద్, ఆగస్టు 24 (సాక్ష్యం)** తార్నాక డివిజన్ పరిధిలో జలమండలి పనులు పూర్తిగా స్థంభించాయి. ఎక్కడ చూసినా రోడ్లపై మురుగు నీరు పరుగే దర్శనం ఇస్తుంది. గత వారం రోజుల నుంచి ఈ లాంటి అధ్వాన పరిస్థితి ఉన్నా జలమండలి అధికారుల పత్తా లేదని లాలాపేట, శాంతినగర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా లాలాపేటలోని పలు బస్తీల్లో గత కొన్ని రోజుల నుంచి మ్యాన్హోళ్లు పొంగుతూ మురుగు నీరు ఏరులై పారుతుంది. లాలాపేట నుంచి శాంతినగర్ కు వెళ్లే మార్గంలో మ్యాన్ హెూల్స్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ మార్గం గుండా వెళుతన్న వాహనాల రాకపోకలకు సైతం ప్రమాదకరంగా తయారైంది. శాంతినగర్ రామాలయం రోడ్డులో మ్యాన్ హెూల్ పొంగి పొర్లుతూ దాదాపు ఆర కిలోమీటరు మేరకు మురుగు నీరు పారుతుంది. బస్తీ రోడ్లపై మురుగు నీరంతా ప్రవహిస్తూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.లాలాపేట విజయ డెయిరీ ఫ్లైవోర్ క్రింద డ్రైనేజీ పొంగుతుంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. త్రాగు నీటి కలుషిత సమస్య తలెత్తుతుందన్నారు.

# ప్రభుత్వ ముదిరాజ్ కమ్యూనిటీ భవన్ కబ్జా

– దర్జాగా నివాసం ఉంటున్న పట్టించుకోని వైనం.!
– శృతిమించిపోతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని ఆగడాలు.!
– గాడ నిద్రలో అధికార యంత్రాంగం.! – ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (సాక్ష్యం న్యూస్)** ప్రభుత్వ భూములే కాదు ప్రభుత్వ భవనాలు కూడా కబ్జాలకు గురవుతున్నాయి.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కబ్జాకు గురైన ఘటన చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలో ఆలస్యంగా వెలుగులు వచ్చింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ చిన్నగూడూరు మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఈ కమ్యూనిటీ హాల్ ని కబ్జా చేసి తన కుటుంబంతో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ కావడంతో అధికారులు సైతం వెనకడుగు వేస్తున్నట్టు సమాచారం దీంతో చెప్పేవారు ఎవరు అంతా నా ఇష్టం అన్న చందాగా దర్జాగా కబ్జా చేసిందన్న ఓ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది.అంతేకాకుండా మండల అధ్యక్షుడు ఇటీ భవనంపై అధికారులను తప్పుదోవ పట్టించి తన భార్య పేరు మీద ఇంటి నెంబర్ తీసుకొని, తీసుకున్ననంతరం రిజిస్ట్రేషన్ చేసుకొని హౌస్ లోన్ కు ప్రయత్నాలు చేసినట్టు బహిరంగంగా స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

**కమ్యూనిటీ హాల్ విలువ 11 లక్షలు.!**

ముదిరాజ్ ల అభ్యున్నతి కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం సుమారు 11 లక్షలకు పైగా చెల్లించి ముదిరాజ్ భవనం నిర్మించింది. సంఘంలో చిన్న పెద్ద సమస్యలు చర్చించుకోనీ పరిష్కరించుకోవడానికి ఆ భవనం ఉ పయోగపడుతుందని అలాంటిది కబ్జాచేయడం విడ్డూరంగా ఉందని ముదిరాజులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్రమత్తమైన పంచాయతీ అధికారులు వెంటనే ముదిరాజ్ కమ్యూనిటీ భవనంగా ఇంటి నెంబర్ అలర్ట్ చేశారు. మండల అభివృద్ధి అధికారి కిన్నెర యాకయ్యను వివరణ కోరగా కమ్యూనిటీ భవనం ఆక్రమణ తమ దృష్టికి వచ్చిందని 2-18ఏ4 నెంబర్ గల ముదిరాజ్ కమ్యూనిటీ భవనంలో నివాసం ఉంటున్న కుటుంబంపై ఫిర్యాదులు అందలేదని మత్స్యశాఖ అధికారులకు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని చెప్పారు. ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు..

## బాధిత కుటుంబానికి జంగా రాఘవరెడ్డి పరామర్శ



**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ : ఆగస్టు 24** జనగామ జిల్లా నర్మెట్ట మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వరలక్ష్మి గారి మాతృమూర్తి మదికొండ ఆండాలు ఆగస్టు 15న గుండెపోటుతో మరణించారు. ఈ మేరకు ఆదివారం రోజున వారి దశదిన కర్మ కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, %ఖఖఖీ×% ఎథిక్స్ కమిషన్ కన్వీనర్, దక్షిణ భారత ఖోఖో కమిటీ అధ్యక్షులు శ్రీ జంగా రాఘవరెడ్డి గారు పాల్గొని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వరలక్ష్మి గారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఇష్టపడ్డా

## భారత క్రికెటర్ రింకు సింగ్

భారత క్రికెటర్ రింకు సింగ్ ఇటీవల లోక్‌సభ ఎంపీ ప్రియా సరోజ్‌తో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీళ్ల పెళ్లి ఉండనుంది. అయితే రింకునేమో మైదానంలో సిక్స్‌లు బాదుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. మరోవైపు అతడి కాబోయే భార్య ప్రియా ప్రజల కోసం రాజకీయల్లోకి వచ్చి ఎంపీ అయ్యింది. 2022 ఐపీఎల్ లో మ్యాచ్ సందర్భంగా ప్రియను తొలిసారి చూసినట్లు రింకూ తెలిపారు. మ్యాచ్ కోసం ప్రియ ముంబయికి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజ్ లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. అలా తనకు ఆమెపై ప్రేమ మొదలైందని వెల్లడించాడు. చూడగానే ఆమెనే తనకు సరైన భాగస్వామి అనిపించిందని, కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం సరిపోలేదని అన్నాడు. కొన్ని రోజుల తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించాడట. అప్పుడు ప్రియకు మెసేజ్ చేసినట్లు చెప్పాడు.ఇక అప్పటి నుంచి ఆమెతో రోజూ మాట్లాడేవాడని అన్నాడు. ఇరువురు ఫోన్లో ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లట. అలా కొంత కాలం తర్వాత పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం ప్రియ ఎంపీ అయ్యారు. ఆమె ఎంపీ అయ్యాక కూడా తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం మార్పు రాలేదని రింకూ తెలిపాడు.అయితే ఎంపీగా ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం, మరోవైపు తాను కూడా వరుస క్రికెట్ మ్యాచ్‌లతో బిజీగా ఉండడం వల్ల ఇద్దరికీ సరదాగా మాట్లాడుకోడానికి సమయం దొరికేది కాదని అన్నాడు. అందుకే రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని పేర్కొన్నాడు. అలాగే కెరీర్ పరంగా అవసరమైన సమయంలో సలహాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని రింకూ అన్నాడు.జూన్ 08న లఖ్‌నవూ సెంట్రమ్ హోటల్‌లో రింకూ–ప్రియా సరోజ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పీయూష్ చావ్లా, ఉత్తరప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ హాజరయ్యారు. అలాగే పలువురు రాజకీయ నేతలు కూడా వచ్చారు. అయితే ఈ వేడుకకు బాలీవుడ్ స్టార్ హీరో, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఓనర్ షారుక్ ఖాన్‌ను కూడా రింకూ ఆహ్వానించాడు. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా షారుక్ ఎంగేజ్‌మెంట్ ఈవెంట్‌కు రాలేకపోయారని రింకూ వెల్లడించాడు. ప్రియా సరోజ్ ఉత్తర్‌ప్రదేశ్ మచ్లీషహర్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆమె తండ్రికి సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం ఉంది. పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీగా సేవలు అందించారు. 2022లో ఆమె తండ్రి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రియా ప్రచారంలో చురుగ్గా పాల్గొని అందరి దృష్టిలోకి వచ్చారు.

# భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు

## మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్ తొలగింపు

ఆసియా కప్ 2025 టోర్నీకి ముందు భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు పడింది. గత 15 ఏళ్లుగా జట్టుకు సేవలు అందిస్తున్న మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) తప్పించింది.



ఈ నిర్ణయం వెనుక గౌతం గంభీర్ ఉన్నాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోనూ రాజీవ్ కుమార్ తన సేవలను జట్టుకు అందించాడు. అయితే ఈ నిర్ణయంపై బీసీసీఐ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. 'రాజీవ్‌కుమార్ కాంట్రాక్ట్‌ను పొడగించకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టీమ్‌మేనేజ్‌మెంట్ రికమెండ్ చేసిన ఓ మసాజర్‌ను బోర్డు నియమించింది.'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. జట్టుతో పాటు ఎక్కువ కాలం పాటు కొనసాగిన సహాయక సిబ్బందితో ఆశించిన ఫలితాలు రావని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు గంభీర్ తనకు నచ్చిన మసాజర్‌ను జట్టులోకి తీసుకురావడానికి రాజీవ్‌ను తప్పించాడనే వాదన వినిపిస్తోంది. రాజీవ్‌కుమార్‌కు జట్టుతో మంచి అనుబంధం ఉంది. పేసర్లకు చాలా మద్దతుగా నిలిచాడని చెబుతారు. ఆటగాళ్లతో స్నేహపూర్వకంగా ఉంటాడని.. గతంలో షమీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.గతంలో అరుణ్ కనడే అనే మసాజ్ థెరపిస్ట్‌ను కూడా బీసీసీఐ పక్కన పెట్టింది. ఇక ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను కూడా వెళ్లిపోవాలని సూచించినా మళ్లీ యూటర్న్ తీసుకొని అతనికి మరోసారి అవకాశం కల్పించారు.

### ప్రస్తుత భారత కోచింగ్, సపోర్ట్ స్టాఫ్

గౌతం గంభీర్(హెడ్ కోచ్), రియాన్ టెన్ డస్కటే(అసిస్టెంట్ కోచ్), సితాన్షు కోటక్(బ్యాటింగ్ కోచ్), మోర్నీ మోర్కెల్(బౌలింగ్ కోచ్), ఆడ్రియన్ లె రౌక్స్(స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్), దిలీప్(ఫీల్డింగ్ కోచ్), రాఘవేంద్ర ద్వివేది(త్రో డౌన్ స్పెషలిస్ట్), ఉపాధ్యాయ(లాజిస్టిక్స్ మేనేజర్), హరి(వీడియో ఎనలిస్ట్)

# పుజారా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు

భారత వెటరన్ క్రికెటర్ చతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్ల భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. టెస్ట్ స్పెషలిస్ట్ బ్యాటర్‌గా గుర్తింపు పొందిన పుజారా.. టీమిండియా నయావాల్‌గా చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాడు. రాహుల్ ద్రవిడ్ తర్వాత టీమిండియాకు అడ్డుగోడలా నిలిచాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడిస్తూ పుజారా భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టాడు. తన కెరీర్‌కు అండగా నిలిచిన అభిమానులతో పాటు శ్రేయోభిలాషులకు, బీసీసీఐ, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లకు పుజారా కృతజ్ఞతలు తెలిపాడు.



'భారత జెర్సీ ధరించడం, జాతీయ గీతం ఆలపించడం, జట్టు కోసం నా వంతుగా అత్యుత్తమ ప్రదర్శనలతో రాణించడం.. ఇవన్నీ మాటల్లో చెప్పలేని అనుభవాలు. అయితే ఎప్పుడైనా సరే ఇలాంటి మంచి విషయాలకు ముగింపు పలకాల్సిందే. అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నా.ఈ సందర్భంగా నాకు అండగా నిలిచి ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. రాజ్ కోట్ పట్టణం నుంచి కుటుంబంతో వచ్చిన ఓ కుర్రాడు.. భారత క్రికెట్‌లోకి అడుగుపెట్టాలనే కలను నెరవేర్చుకున్నాడు. ఈ క్రమంలో నాకు ఎన్నో అవకాశాలు వచ్చాయి. ఎంతో అనుభవం సాధించా. నా రాష్ట్రం, దేశం కోసం ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా భావిస్తా. ఈ సందర్భంగా బీసీసీఐ, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు. క్రికెట్ కెరీర్ ఎదుగుదలకు తోడ్పాటు అందించారు. ఫ్రాంచైజీ, కౌంటీ క్రికెట్ ప్రతినిధులకూ ధన్యవాదాలు. నా మెంటార్, కోచ్‌లు, ఆధ్యాత్మిక గురు.. ఇలా ప్రతీ ఒక్కరూ నా ఎదుగుదల్లో కీలక పాత్ర పోషించారు. సహచర క్రికెటర్లు, సపోర్ట్ స్టాఫ్, నెట్ బౌలర్లు, అనలిస్ట్‌లు, లాజిస్టిక్‌లు, అంపైర్లు, గ్రౌండ్ స్టాఫ్, స్కోరర్లు మీడియా పర్సనల్, స్పాన్సర్లు, అందరీ సహకారం మరువలేనిది. నా కుటుంబ సభ్యులు, నా సతీమణి పూజ, కూతురు అదితి, స్నేహితులు.. అందరూ నాకు అండగా నిలిచారు. ఇక నుంచి మరింత సమయం నా కుటుంబానికి వెచ్చించేందుకు ప్రయత్నిస్తా.'అని పుజారా తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన పుజారా 103 టెస్ట్‌లు ఆడి 7,195 పరుగులు చేశాడు. ఇందులో మూడు డబుల్ సెంచరీలు, 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కేవలం ఐదు వన్డేలు మాత్రమే ఆడిన పుజారా 51 పరుగులే చేశాడు. భారత్ తరఫున చివరిసారిగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్లో ఆస్ట్రేలియాతో ఆడాడు. పేలవ ఫామ్‌తో జట్టులో చోటు కోల్పోయిన పుజారా.. మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేదు. ఇప్పటికే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించగా.. తాజాగా పుజారా కూడా ఈ జాబితాలో చేరాడు. అజింక్యా రహానే ఒక్కడే మిగిలాడు. అతను కూడా తప్పుకుంటే టెస్ట్‌ల్లో ఓ శకం ముగుస్తోంది.

# చరిత్ర సృష్టించిన ఆసీస్..!

సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా భారీ విజయంతో ముగించింది. తొలి రెండు వన్డేల్లో ఘోర పరాజయాలను ఎదుర్కొన్న ఆసీస్.. ఆఖరి మ్యాచ్‌లో మాత్రం అదిరిపోయే విజయాన్నందుకుంది. ఆదివారం జరిగిన ఆఖరి వన్డేలో సమష్టిగా రాణించిన ఆసీస్.. 276 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. తద్వారా వన్డే క్రికెట్‌లో భారీ వ్యత్యాసంతో గెలిచిన జట్టుగా రికార్డ్ సృష్టించింది. వన్డేల్లో పరుగుల పరంగా అత్యధిక వ్యత్యాసంతో గెలిచిన జట్టుగా ఇప్పటికే ఆసీస్ కొనసాగుతోంది. నెదర్లాండ్‌పై 309 పరుగులతో గెలిచిన ఆసీస్.. తాజా మ్యాచ్‌లో 276 పరుగుల తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లకు 431 పరుగుల భారీ స్కోర్ చేసింది. ట్రావిస్ హెడ్(103 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లతో 142), మిచెల్ మార్ష్(106 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 100), కామెరూన్ గ్రీన్(55 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 118 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. అలెక్స్ క్యారీ(37 బంతుల్లో 7 ఫోర్లతో 50 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహరాజ్, సీనరన్ ముత్తుసామీ తలో వికెట్ తీసారు.అనంతరం సౌతాఫ్రికా 24.5 ఓవర్లలో 155 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని చవిచూసింది. డెవాల్డ్ బ్రెవిస్(28 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 49) ఒక్కడే ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు






దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో గ్జేవియర్ బార్ట్‌లెట్(2/45), సీన్ అబాట్(2/27) రెండేసి వికెట్లు తీయగా.. కూపర్ కన్నోలీ(5/22) ఐదు వికెట్లు పడగొట్టాడు. తద్వారా వన్డేల్లో ఐదు వికెట్ల ఘనతను అందుకున్న రెండో లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా కూపర్ కన్నోల్లి రికార్డ్ సాధించాడు.ఈ ఘోర పరాజయంతో సౌతాఫ్రికా చెత్త రికార్డ్‌ను నమోదు చేసింది. వన్డేల్లో పరుగుల పరంగా సౌతాఫ్రికాకు ఇదే ఘోర పరాజయం.2023లో భారత్‌తో 243 పరుగుల తేడాతో ఓడిన సౌతాఫ్రికా.. తాజా మ్యాచ్‌లో 276 పరుగులతో చిత్తయ్యింది. పాక్‌పై 2002లో 182 పరుగుల తేడాతో, 2013లో శ్రీలంక చేతిలో 180 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఓటమిపాలైంది.
ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ మూడు వన్డేల సిరీస్‌ను సౌతాఫ్రికా 2–1తో కైవసం చేసుకుంది. దాంతో ఆస్ట్రేలియాతో అత్యధిక ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లు గెలిచిన దేశంగా సౌతాఫ్రికా నిలిచింది. ఇప్పటి వరకు ఆసీస్‌తో జరిగిన 15 ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ల్లో సౌతాఫ్రికా 9 గెలిచింది. ఈ క్రమంలో సౌతాఫ్రికా.. ఇంగ్లండ్(21 సిరీస్‌ల్లో 8 విజయాలు)ను వెనక్కు నెట్టింది.




# శుభ్‌మన్ గిల్‌కు వైరల్ ఫీవర్

## దులీప్ ట్రోఫీకి దూరం ఆసియా కప్‌కు కూడా డౌటే..?

2025 ఆసియా కప్ ముంగిట టీమ్‌ఇండియా అభిమానులకు ఆందోళన కలిగించే వార్త. ఇటీవల ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో దుమ్ముదులిపిన యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అనారోగ్యం బారిన పడినట్లు తెలుస్తోంది. దీంతో గిల్ ఐదు రోజుల్లో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీకి దూరం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. దీంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.తాజాగా గిల్ వైరల్ ఫీవర్ బారిన పడ్డాడట. ప్రస్తుతం అతడు ఛండీగఢ్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అతడి బ్లడ్ శాంపిల్స్ టెస్టు కోసం పంపారట. రిపోర్ట్ కూడా ఇప్పటికే బీసీసీఐ వద్దకు చేరినట్లు సమాచారం. దీంతో అతడికి దులీప్ ట్రోఫీ నుంచి మినహాయింపు ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఈ టోర్నీలో గిల్ నార్త్ జోన్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాల్సి ఉంది. అయితే గిల్ గైర్హాజరీ వల్ల ఇప్పుడు జట్టును వైస్ కెప్టెన్‌గా ఉన్న అంకిత్ కుమార్ సారథిగా వ్యవహరించే ఛాన్స్ ఉంది. అలాగే గిల్ స్థానంలో శుభమ్ రోహిల్లా జట్టులో ఆడనున్నాడు.మరోవైపు, ఆసియా కప్ కోసం బీసీసీఐ ఇప్పటికే టీమ్‌ఇండియా జట్టును ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 09న టోర్నీ ప్రారంభం కానుంది. ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌కాగా, గిల్‌ను సెలక్షన్ టీమ్ వైస్ కెప్టెన్‌గా నియమించింది. ఈ టోర్నీ కోసం టీమ్‌ఇండియా వచ్చే నెల తొలి వారంలోనే దుబాయ్‌కు వెళ్లనుంది. అక్కడ 5న తేదీన తొలి ట్రైనింగ్ సెషన్ జరగనుంది. అప్పటిలోగా గిల్ పూర్తిగా కోలుకుంటే ఎలాంటి సమస్య లేకుండా ట్రైనింగ్‌లో పాల్గొంటాడు. అయితే ప్రస్తుతం దులీప్ ట్రోఫీ ఆడడం లేదు. ఆసియా కప్‌కు ఇంకో రెండు వారాల సమయం ఉంది. గిల్ ప్రస్తుతం వైరల్ ఫీవరే కాబట్టి, ఈ గ్యాప్‌లో కోలుకునే ఛాన్స్ ఉంది. అందుకే ఆసియా కప్‌కు గిల్ దూరం అయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఏం జరుగుతుందో చూడాలి మరి!గిల్‌తోపాటు మరో ఇద్దరు స్టార్ ప్లేయర్లు కూడా దులిప్ ట్రోఫీ నుంచి తప్పుకునే ఛాన్స్ ఉంది. పేస్ బౌలర్లు అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా ఈ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. దీంతో ఈ ఇద్దరూ దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌లకు మాత్రమే అందుబాటులో ఉంటారు. ఆ తర్వాత ఆసియా కప్ కోసం దుబాయ్ వెళ్లిపోతారు.

### ఆసియా కప్‌కు భారత్ జట్టు

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి , కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రానా, రింకూ సింగ్

# ప్రపంచంలోని తెలుగు వారందరినీ అబ్బురపరిచేలా Keinfra Properties GAMA 5th ఎడిషన్ ఈవెంట్ నిర్వహిస్తున్నాం : గామా సీఈవో సౌరబ్ కేసరి

## అవార్డ్స్ అనేవి నటీనటులకు మల్టీ విటమిన్ టాబ్లెట్స్ లాంటివి : ప్రముఖ దర్శకులు ఏ కోదండరామిరెడ్డి

## ఈసారి మరింత స్పెషల్ గా గామా అవార్డ్స్ జరగబోతున్నాయి : ప్రముఖ దర్శకులు బి గోపాల్

ప్రతిష్టాత్మమైన GAMA (Gulf Academy Movie Awards) అవార్డ్స్ కు టాలీవుడ్‌లో స్పెషల్ క్రేజ్ ఉంది. దుబాయ్‌లో ఇప్పటికే నాలుగు ఎడిషన్లు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇప్పుడు 5వ ఎడిషన్ వేడుకలు ఆగస్ట్ 30న దుబాయ్‌లోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో గ్రాండ్‌గా జరగనుంది. ఈ అవార్డ్స్ కార్యక్రమానికి టైటిల్స్ స్పాన్సర్ గా వైభవ్ జ్యువెలర్స్ సంస్థ వ్యవహరిస్తోంది.

ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లో కర్టెన్ రైజర్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గామా సీఈవో సౌరబ్ కేసరి, వైభవ్ జ్యువెలర్స్ ఎండి రాఘవ్, జ్యూరీ సభ్యులు, ప్రముఖ దర్శకులు ఏ. కోదండరామిరెడ్డి గారు, బి గోపాల్ గారు, హీరోయిన్స్ ఫరియా అబ్దుల్లా, మానస వారణాసి, దక్షా నాగర్కర్, నటుడు వైవా హర్ష పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గామా సీఈవో సౌరబ్ కేసరి మాట్లాడుతూ.. "ఇది కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న ఈవెంట్ కాదు. మా నాన్న (త్రిమూర్తులు) గారికి కళాకారులపై ఉన్న అభిమానం తో గామా




అవార్డ్స్ నిర్వహిస్తున్నాం. అందరి సపోర్ట్ తో ముందుకు వెళ్తున్నాం. వచ్చే ఏడాది మరింత గ్రాండ్ గా అవార్డ్స్ ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నాం. అలాగే ఇతర దేశాల్లోను గామా అవార్డ్స్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తున్నాం. దుబాయ్ లో ఉన్న తెలుగు వారితోపాటు ప్రపంచంలోని తెలుగు వారందరినీ అబ్బురపరిచేలా ఈవెంట్ ను నిర్వహించబోతున్నాం. మా జ్యూరీ సభ్యుల సహకారంతో అవార్డు విజేతలను ఎంపిక చేశాం" అని అన్నారు.

జ్యూరీ సభ్యులు, ప్రముఖ దర్శకులు ఏ కోదండ రామిరెడ్డి గారు మాట్లాడుతూ.. " ఈ అవార్డ్స్ లో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. నేను, బి గోపాల్, కోటి సహా పలువురు ప్రముఖులు కూడా జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నాం. ఇలాంటి అవార్డ్స్ నటీనటులకు మల్టీ విటమిన్ టాబ్లెట్స్ లాంటివి. ప్రతి ఒక్కరినీ ఎంకరేజ్ చేసేలా ఉంటాయి. ఆగస్టు 30న దుబాయ్ లో జరగనున్న ఈ గామా అవార్డ్స్ విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నా" అని అన్నారు.

జ్యూరీ సభ్యులు, ప్రముఖ దర్శకులు బి గోపాల్ గారు మాట్లాడుతూ.. " గామా అవార్డ్స్ చైర్మన్ త్రిమూర్తులు గారు ఈ అవార్డ్ ఫంక్షన్ ను ప్రతి ఏడాది చాలా గ్రాండ్ గా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా అంతకు మించేలా సౌరబ్ కేసరి అన్ని ఏర్పాట్లు చేశారు. అతిరథ మహారధుల సమక్షంలో హీరోయిన్స్ అద్భుతమైన పర్ఫార్మెన్స్ లతో ఈ ఈవెంట్ జరగనుంది" అని చెప్పారు.

గామా అవార్డ్స్ టైటిల్ స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న వైభవ్ జ్యువెలర్స్ ఎండి రాఘవ్ మాట్లాడుతూ.. " ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డ్స్ లో భాగమవడం సంతోషంగా ఉంది.

హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ.." గతేడాది జరిగిన ఫోర్త్ ఎడిషన్ గామా అవార్డ్స్ లో స్పెషల్ పెర్ఫార్మన్స్ చేశాను ఈసారి కూడా స్పెషల్ పెర్ఫార్మన్స్ తో అలరించబోతున్నా" అని చెప్పారు.

హీరోయిన్ మానస వారణాసి మొదటిసారి గామా అవార్డ్స్ లో స్పెషల్ పెర్ఫార్మన్స్ చేయబోతున్నారని చెప్పారు. ఈ వేడుకలో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందని హీరోయిన్ దక్షా నాగర్కర్ అన్నారు.

గామా అవార్డ్స్ లో యాంకర్ సుమతో పాటు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్న నటుడు వైవా హర్ష మాట్లాడుతూ.. " సుమ గారితో వ్యాఖ్యాతిగా వ్యవహరించడం చాలా ఎక్సైటింగ్ గా ఉంది.ఈ వేడుక్ చాలా ఎంటర్టైనింగ్ గా జరగబోతుంది" అని చెప్పారు.

ఇప్పటికే దుబాయ్ లో లాంచ్ చేసిన గామా 5th ఎడిషన్ కు సంబంధించి థీమ్ సాంగ్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ గారు ఈ పాటకు అద్భుతమైన ఆకట్టుకునే సాహిత్యం అందించారు. రఘు కుంచె సాంగ్ కంపోజ్ చేయడంతో పాటు తానే స్వయంగా పాడిన తీరు అందరినీ అలరించింది.

ఆగస్టు 30న టాలీవుడ్ అవార్డ్స్ తో పాటు ఆగస్టు 29న ఎక్సలెన్స్ అవార్డ్స్ వేడుకను నిర్వహించేలా భారీ సన్నాహాలు జరుగుతున్నాయి.

ఈ కార్యక్రమానికి టాలీవుడ్ హీరోలు సిద్దు జొన్నలగడ్డ, తేజ సజ్జ, కిరణ్ అబ్బవరం, శ్రీ విష్ణు, రోషన్.. హీరోయిన్స్ మీనాక్షి చౌదరి, దక్ష నాగర్కర్ తో పాటు.. తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి అగ్ర కథానాయకులు, టాప్ టెక్నీషియన్స్ పాల్గొనబోతున్నారు.

అలాగే హీరోయిన్స్ ఊర్వశి రౌతేలా, కేతిక శర్మ, ఫరియా అబ్దుల్లా, ప్రియా హెగ్డే, శ్రీదేవి స్పెషల్ పర్ఫార్మెన్స్ లతో అలరించనున్నారు.

ప్రత్యేక అతిధులుగా బ్రహ్మానందం, దర్శకులు సుకుమార్, బుచ్చిబాబు, బాబీ, సాయి రాజేష్, సంగీత దర్శకులు దేవిశ్రీప్రసాద్, నిర్మాతలు అశ్విని దత్, డివివి దానయ్య, చంద్రబోస్, వెన్నెల కిషోర్ తదితర ప్రముఖులు హాజరవనున్నారు. వీరితో పాటు పలువురు టాలీవుడ్ అగ్రశ్రేణి నటీనటులు సర్ ప్రైజ్ గెస్ట్ లుగా హాజరు కానున్నారు.

అతిరథ ప్రముఖుల మధ్య అంగరంగ వైభవంగా జరగనున్న ఈ అవార్డ్స్ వేడుక కోసం చిత్ర పరిశ్రమతో పాటు ప్రేక్షకులు సైతం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

టాలీవుడ్ 24 క్రాఫ్ట్స్ కు ఈ అవార్డ్స్ ను అందించనున్నారు. 2024లో విడుదలైన చిత్రాల్లో నామినేటె అయిన విభాగాలకు జ్యూరీ సభ్యుల ద్వారా అవార్డులను అందుకోనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంగీత, కళా రంగ ప్రముఖులు, ప్రతిభావంతులు, సినీ పరిశ్రమకు చెందిన లెజెండ్స్ ఈ గామా అవార్డ్స్ 2025 లో పాల్గొననున్నారు. ఈ ఏడాది కూడా పలు పాపులర్ చిత్రాలు, స్టార్ హీరోలు, స్టార్ హీరోయిన్స్, టాప్ టెక్నీషియన్స్ గామా అవార్డులను అందుకోనున్నారు.

గామా అవార్డ్స్ 2025 జ్యూరీ చైర్ పర్సన్స్ ప్రముఖ సినీ దర్శకులు – ఏ. కొదండ రామిరెడ్డి , ప్రముఖ సంగీత దర్శకులు – కోటి , ప్రముఖ సినీ దర్శకులు – బి. గోపాల్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు ఎంపిక అయిన టాలీవుడ్ కళాకారులకు, సినిమాలకు GAMA అవార్డ్స్ బహుకరించబడతాయి.

# 'త్రిబాణధారి బార్బరిక్' లాంటి కంటెంట్ బేస్డ్ చిత్రాలు చాలా అరుదుగా వస్తాయి

## – ప్రముఖ సినిమాటోగ్రఫర్ కుశేందర్ రమేష్ రెడ్డి

పొలిమేర, రజాకార్ వంటి చిత్రాలతో జాతీయ స్థాయిలో కెమెరామెన్‌గా కుశేందర్ రమేష్ రెడ్డికి గుర్తింపు వచ్చింది. ఆయన సినిమాటోగ్రఫర్‌గా పని చేసిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రం ఆగస్ట్ 29న రాబోతోంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన ఈ 'త్రిబాణధారి



బార్బరిక్' చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌లు మూవీపై అంచనాలు పెంచేశాయి. మరీ ముఖ్యంగా విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో కుశేందర్ రమేష్ రెడ్డి ఈ మూవీకి సంబంధించిన విశేషాలను పంచుకున్నారు.

'త్రిబాణధారి బార్బరిక్' ప్రయాణం ఎలా మొదలైంది?

'రజాకార్' చివరి షెడ్యూల్‌లో ఉన్నప్పుడు దర్శకుడు మోహన్ ఈ కథ గురించి చెప్పారు. కథ విన్న వెంటనే నాకు చాలా నచ్చింది. కథ విన్న తరువాత నా సలహాలు, సూచనలు చెప్పాను. ఎలాంటి కలర్ గ్రేడింగ్, ప్యాటర్న్ వాడితే బాగుంటుందనే రిఫరెన్సులు కూడా ఇచ్చాను. అవన్నీ కూడా మారుతి గారికి చాలా నచ్చాయి. దీంతో దర్శకుడు మోహన్, నిర్మాత విజయ్, నేను కలిసి ఈ ప్రాజెక్ట్‌ని అలా మొదలు పెట్టాం.

'త్రిబాణధారి బార్బరిక్' చిత్రీకరణ సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?

'త్రిబాణధారి బార్బరిక్' మూవీ ఎక్కువగా రాత్రి పూట, రెయిన్ ఎఫెక్ట్స్‌లోనే షూటింగ్ చేశాం. వేసవి కాలంలో రెయిన్ సీజన్ ఎఫెక్ట్‌ను చూపించడం అంత సులభం కాదు. అదే మాకు పెద్ద ఛాలెంజింగ్. ఎండాకాలంలో వానాకాలాన్ని సృష్టించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది. ఈ విషయంలో మాత్రం నిర్మాత విజయ్ డేరింగ్ స్టెప్ తీసుకున్నారు. కథ కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. మొదటి సినిమా అయినా కూడా కథ మీద నమ్మకంతో ఆయన భారీ బడ్జెట్‌ను పెట్టారు.

'త్రిబాణధారి బార్బరిక్'లో చిత్రంలోని ప్రత్యేకతలు ఏంటి?

'త్రిబాణధారి బార్బరిక్' సినిమాలో ప్రతీ పాత్రకు ఓ ప్రత్యేకత ఉంటుంది. ఒక్కో పాత్రకు సపరేట్ కలర్ గ్రేడింగ్ వాడాము. ఒక్కో పాత్ర రూపాంతరం చెందుతున్న తీరుకి తగ్గట్టుగా కలర్ గ్రేడింగ్ మారుతుంది. ఇక రెయిన్ ఎఫెక్ట్ సీన్లను చూస్తే ఎంతో సహజంగా అనిపిస్తాయి. 'తుంబాడ్', '2018' చిత్రాలకు ఏ మాత్రం తగ్గకుండా ఎంతో నేచురల్‌గా కనిపిస్తుంది.

'త్రిబాణధారి బార్బరిక్' ప్రధాన బలం ఏంటి?

'త్రిబాణధారి బార్బరిక్' మూవీకి ప్రధాన బలం కథ. స్క్రిప్ట్ విన్నప్పుడే ఈ మూవీని చేయాలని ఫిక్స్ అయ్యాను. 'పొలిమేర', 'రజాకార్' కథలు విన్నప్పుడు ఎలాంటి ఫీలింగ్ కలిగిందో.. ఈ మూవీ కథను విన్నప్పుడు కూడా అలాంటి ఫీలింగే కలిగింది. ప్రతీ పాత్రకు ఇంపార్టెన్స్ ఉంటుంది. క్లైమాక్స్‌ని ఎవ్వరూ ఊహించలేరు. ఈ మూవీకి క్లైమాక్స్ అద్భుతంగా సెట్ అయింది.

'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలోని ఆర్టిస్టులతో వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?

'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలో ఉదయ భాను గారి పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది. చాలా ఏళ్ల తరువాత మళ్లీ ఉదయ భాను గారు ఓ అద్భుతమైన పాత్రలో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ చిత్రంలో వశిష్ట గారిని సరికొత్తగా చూస్తారు. 'బాహుబలి'కి పని చేసినప్పటి నుంచి నాకు సత్య రాజ్ గారితో పరిచయం ఉంది. ఆయన ఎప్పుడూ కూడా సెట్స్‌కి ఆన్ టైంలో వస్తుంటారు. నైట్ షూట్స్, రెయిన్ ఎఫెక్ట్ సీన్లంటూ మేం ఆయన్ను చాలా ఇబ్బంది పెట్టాం (నవ్వుతూ).

' త్రిబాణధారి బార్బరిక్' పట్ల సంతృప్తిగా ఉన్నారా?

'త్రిబాణధారి బార్బరిక్' కథ విన్నప్పుడు నేను ఎలా ఊహించుకున్నానో.. అలానే తీయగలిగాను. అందులో నాకు ఫ్రీడం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. నిర్మాత అయితే ఖర్చుకి వెనుకాడకుండా నిర్మించారు. ఆయన ప్రతీ రోజూ సెట్స్‌కు వస్తుండేవారు. కథను నమ్మాను.. సినిమా బాగా రావాలి అని నిత్యం అంటుండేవారు. అలాంటి ప్రొడ్యూసర్ ఉండటం వల్లే ఈ మూవీని అనుకున్నట్టుగా, విజువలైజ్ చేసుకున్నట్టుగా తీయగలిగాను.

'త్రిబాణధారి బార్బరిక్' కథ పరంగా ఎలా ఉండబోతోంది?

మనం ఎప్పుడూ కూడా తెలుగులో కంటెంట్ బేస్డ్ సినిమాలు రావడం లేదు.. రావు అని అనుకుంటూ ఉంటాం. మలయాళంలో కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలు వస్తాయని చెబుతుంటాం. కానీ తెలుగులోనూ కంటెంట్ బేస్డ్ చిత్రాలు వస్తున్నాయని నిరూపించేందుకు 'త్రిబాణధారి బార్బరిక్' అనే మూవీ వస్తోంది. ఇలాంటి చిత్రాలు చాలా అరుదుగా వస్తాయి. ప్రతీ ఒక్కరినీ ఆశ్చర్యపరిచేలా ఈ సినిమా ఉంటుంది.

మీ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్ గురించి చెప్పండి?

ప్రస్తుతం అల్లరి నరేష్ గారితో '12ఏ రైల్వే కాలనీ' మూవీని చేశాను. త్వరలోనే అది రిలీజ్ కాబోతోంది. 'పొలిమేర 3'త్వరలోనే షూట్ స్టార్ట్ అవుతుంది. పొలిమేర దర్శకుడు అనిల్ గారితో కంటిన్యూగా ప్రాజెక్ట్‌లు ఉంటాయి. ఇక రీసెంట్‌గానే 'కామాఖ్య' చిత్రీకరణ ప్రారంభించాం.



# ఇంట్రెస్టింగ్‌గా విశాల్ 35వ ప్రాజెక్ట్ 'మకుటం' టైటిల్ టీజర్ విడుదల

వెర్సటైల్ హీరో విశాల్ ప్రస్తుతం 35వ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అప్డేట్ వచ్చింది. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి 99వ చిత్రానికి రవి అరసు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఇంత వరకు విశాల్ 35 అంటూ ఈ ప్రాజెక్ట్‌కు వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఇక కాసేపటి క్రితమే ఈ ప్రాజెక్ట్ టైటిల్‌ను రివీల్ చేస్తూ టీజర్‌ను విడుదల చేశారు.

విశాల్, అంజలి, దుషార విజయన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి 'మకుటం' అనే టైటిల్‌ను పెట్టారు. ఈ మేరకు వదిలిన టీజర్‌ను గమనిస్తే.. ఇది సముద్రం నేపథ్యంలో నడిచే ఓ మాఫియా కథ అని అర్థం అవుతోంది. సముద్రం లోపలి జీవరాశుల్ని చూపిస్తూ.. చివరగా విశాల్‌ను బ్యాక్ సైడ్ నుంచి చూపించారు. 'మకుటం' చిత్రంలో విశాల్‌ను సరికొత్తగా చూపించబోతోన్నారని అర్థం అవుతోంది.


'మకుటం' టైటిల్ టీజర్‌లో జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన ఆర్‌ఆర్ అద్భుతంగా ఉంది. ఈ మూవీకి ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇతర వివరాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు.

# నేషనల్ క్రష్ రశ్మిక మందన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి 'ఏం జరుగుతోంది

## లిరికల్ సాంగ్ ఈ నెల 26న రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు.

ఈ రోజు "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి సెకండ్ సింగిల్ అనౌన్స్ మెంట్ చేశారు. 'ఏం జరుగుతోంది...' లిరికల్ సాంగ్ ను ఈ నెల 26న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా, చిన్మయి పాడారు. ఫీల్ గుడ్ లవ్ సాంగ్ గా 'ఏం జరుగుతోంది...' రూపొందించారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు.



# రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది

## నచ్చలేదంటే నిర్మాణ లోపంగా భావిస్తాం

## నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపోందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, –కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.





Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756